మంత్రి రోజాను కలిసిన తుంగా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర మంత్రి ఆర్‌కె రోజాను ఎర్రగుంట్ల పురపాలిక 5వ వార్డు కౌన్సిలర్, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ తుంగా వెంకటరామిరెడ్డి మంగళవారం కలుసుకున్నారు. ప్రొద్దుటూరులో జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన రోజాను స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డి స్వగృహంలో తుంగా కలిసి మాట్లాడడం జరిగింది. అలాగే తుంగా ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబు వంటి నేతలందరితో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్‌రెడ్డితో తుంగా కొద్దిసేపు ఏకాంతంగా చర్చలు జరిపారు. అంతే కాకుండా పలు ప్రజా సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. కాగా తుంగా వెంట ఆరవ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డి, తుంగా బంధువు భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు సోదరి లత కూడా ఉన్నారు.

సమస్యల పరిష్కారానికై ఆందోళన: టీడీపీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం (ఆర్టీపీపీ) యాజమాన్యం సమీప గ్రామాల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యతను విస్మరించిందని తాము పలు దఫాలు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ సదరు అధికారులు స్పందించక పోవడంపై మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాలేపాడు మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు-ఆర్టీపీపీ వరకు మాలేపాడు మీదుగా అదనంగా బస్సును నడపాలని తాము ఎన్నో దఫాలు కోరామని గుర్తుచేశారు. ముఖ్యంగా విద్యార్థులకు ఒకే బస్సు ఉన్న కారణంగా తీవ్ర అసౌకర్యంగా మారి ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం నెలకొందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఫుట్‌పాత్‌పై నిలుచొని ప్రయాణిస్తున్నారని ఆయన గుర్తుచేశారు. అలాగే కలమల్ల గ్రామ పంచాయతీ పరిధిలో సీఎస్ఆర్ నిధులతో పారిశుధ్యం పనులు, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులను చేపట్టాల్సిఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆర్టీపీపీ యాజమా న్యం కొనసాగిస్తున్న వైద్య సంచార వాహనంలో మందుల కొరత అధికంగా ఉందని ఆయన గుర్తుచేశారు. గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు వీలుగా సంచార వైద్యాన్ని బలోపేతం చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకోసం వాహనంలో అవసరా లకు సరిపడ మందులను సమకూర్చాలని ఆయన సూచించారు. ఇలాంటి ప్రజా సమస్యలపై పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ తాము ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాల కు సిద్దపడుతున్నామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కలమల్ల గ్రామానికి చెందిన పొన్నా చంద్ర, రాంప్రసాద్, కుమార్‌రాజా పాల్గొన్నారు.

ఘనంగా యోగితా రెడ్డి పుట్టినరోజు వేడుకలు



విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మీగడ రామసుబ్బారెడ్డి కుమార్తె యోగితా రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా ఆ పాఠశాలవిద్యార్థుల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా పేద విద్యార్థినులందరికీ రామసుబ్బారెడ్డి యోగితారెడ్డి చేతులమీదుగా దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం ఉపాధ్యాయు రాళ్ళు మాట్లాడుతూ రామసుబ్బారెడ్డి బాలికల కు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప పరిణామం అన్నారు. ప్రతీ ఏడాది వంద మంది విద్యార్థినులకు దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నారు. అలాగే పేద విద్యార్థినిలు అయిన ధర్నిక, వెంకటదేవిక, జయచంద్ర ఈ సంవత్సరం ఫిక్సుడు చేయడం జరిగింది. అలాగే ప్రతి సంవత్సరం ముగ్గురు పిల్లలకి రూ.10 వేల చొప్పున ఫిక్సడ్ డిపాజిట్ చేస్తున్నారు. గత 13సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమం చేయడం చాలా సంతోషకరమని ప్రధానోపాధ్యాయిణి, ఉపాధ్యాయులు కొనియాడారు. యోగితారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశా లలోని విద్యార్థులకు అందరికి మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు. అంతకుముందే ముఖ్య అతిథులుగా హాజరైన అధికారులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి చలపతి, మండల విద్యావరణల అధికారి జాఫర్ సాదిక్, డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సి.వి రాజగోపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయు రాలు, ఉపాధ్యాయురాళ్ళు, తెలుగుదేశం వార్డు కౌన్సిలర్ బాబుల్ విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎవ్వరికి ఇబ్బంది లేకుండా మార్కెట్ మార్పు

విశాలాంధ్ర - పులివెందుల టౌన్: పులివెందుల పట్టణ ప్రజలకు ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా కూరగాయల మార్కెట్ మార్పు చేసినట్లు వైసిపి వర్గీయులు వెల్లడిం చారు. వారు మాట్లాడుతూ రంగ నాథస్వామి ఆలయ సమీపంలో ఉన్న కూరగాయల మార్కెట్ను ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్లోకి మార్పు చేసినట్లు వారు తెలిపారు. ప్రస్తుతం రంగనాథ స్వామి ఆలయం లోని కూరగాయల మార్కెట్ ఆధునికీకరణ పనులు చేపట్టిన సందర్భంగా ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని వారు తెలిపారు. ఆధునికీకరణ పనులు పూర్తి కాగానే తిరిగి రంగనాథ స్వామి ఆలయం సమీపంలో ఉన్నచోటికి మారుస్తారని తెస్తావని పేర్కొన్నారు. బహుశా డిసెంబర్ నెల ఆఖరికి ఆధునీకరణ పూర్తి కావచ్చని వారు సూచనప్రాయంగా తెలిపారు.

ఘనంగా ఆర్‌సిఎం కార్డినల్ పూల అంథోని అయ్య జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మహా ఘనుడు పూల అంథోని ఆర్‌సిఎం కార్డినల్ జన్మదిన సందర్భంగా పెనుబాల విజయ్ కుమార్ సహకారంతో రక్షణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రేమాలయం నిరాశ్రయుల వసతి గృహములో బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు.అలాగే పాత కడప నందు కేక్ కటింగ్ చేసి పిల్లలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా రక్షణ అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్ తెలుపుతూ ఒక తెలుగువారు ఆర్‌సిఎం కార్డినల్‌గా అవ్వడం గర్వకారణం అలాగే పూల అంథోని అయ్య ఇంకా ఉన్నత పోప్ గా అవ్వాలని మొట్ట మొదటి తెలుగు పోప్ గా పూల అంథోని కావాలని ఆయన జన్మదిన సందర్భంగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి సి.హెచ్ .వినోద్ కుమార్, శ్యాంసన్, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

కూరగాయాల మార్కెట్‌కు భూమిపూజ చేసిన సజ్జల, మంత్రి రోజ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పెద్దపీట వేసి పరిపాలన సాగిస్తున్నారని ఆంధ్రప్రదేష్ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రొద్దుటూరు పట్టణంలోని శివాలయం మార్కెట్ నిర్మాణ కార్యక్రమానికి హాజరై భూమిపూజ చేసిన అనంతరం జ్యోతిప్రజ్వలణ గావించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను కాక ఇవ్వని హామీలను సైతం నెరవేరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని అన్నారు. ప్రజలు కూడ గత ప్రభుత్వాలకు జగన్‌మోహన్ రెడ్డి పాలనను బేరీజు చేసుకోవాలని అన్నారు. ప్రజల గురించి ఆలోచించే నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి అని, అయితే తేదేపా నాయకులు స్వార్థం కోసం వారి ప్రయోజనాలకే తప్ప ప్రజల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తండ్రి పాలనను మించి ఆయన ఆశయాలు పునికిపుచ్చుకున్న తనయునిగా జగన్‌మోహన్ రెడ్డి విద్య, వైద్య రంగానికి పెద్దపీట వేశారని పేద విధ్యార్థులకు విద్యాలయాలను దేవాలయాలుగా మార్చాచని, పేద మధ్య తరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. రాష్ట్రంలో రూ.1లక్షా 70వేల కోట్లు ఖర్చు చేసి జగనన్నా కాలనీలో పేదలకు ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. టూరిజం, సాంస్కృతిక యువజన శాఖ మంత్రి ఆర్‌కే రోజా మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలు సైతం జగన్‌మోహన్ రెడ్డి పాలనను ఆదర్శంగా తీసుకుంటున్నారని, ప్రధాని సైతం శభాష్ అనే విధంగా రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజికవర్గాల ఎమ్మెల్యే ప్రజల వద్దకు వెల్లాలని గడప, గడపకు ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటుచేశారన్నారు. మహిళలకు, భద్రత, భరోసా, మహిళా సాధికారత జగన్ పాలనలో మహిళలు పొందుతున్నారన్నారు. 2024లో తిరిగి జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాల్సిన భద్రత మన అందరిపై ఉందన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ మాటలు చెప్పి దాటవేసేరకం కాదని, చేసేది చేతనైనది చేసి చూపిస్తాం అన్న దానికి నిదర్శనం ఈ మార్కెట్ భూమిపూజ కార్యక్రమం అన్నారు. మారెట్టుపై టీడీపీ నాయకులు విశప్రచారం చేశారని అన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నదే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం అని, అదే మాటకు కట్టుబడి ఉండాలన్నదే ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ముఖ్య ఉద్దేశం అన్నారు. బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాట్లాడుతూ ఈనాడు బద్వేల్ నియోజికవర్గం అభివృద్ధి జరిగిందా అంటే అందుకు కారణం డాక్టర్ వైఎస్సార్, ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. నాడు వైఎస్ హయాంలో బ్రహ్మంసాగర్ ప్రాజెక్టుకు రూ.500కోట్లు నిధులు కేటాయించిపూర్తి చేస్తే నేడు వైఎస్ జగన్ రూ.150కోట్లతో కాలువల మరమ్మత్తులు చేస్తున్నారని, అభివృద్ధి చూస్తు టీడీపీ నేతలు కళ్లులేని కబోదిల్లా మాట్లాడటం తగదన్నారు. కడప మేయర్ సురేష్‌బాబు మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడా లేని సువర్ణ పాలనను ఈ రాష్ట్రంలో అందిస్తున్న ఘనత జగన్‌మోహన్ రెడ్డిదే అన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ఎన్నడు జరగని అభివృద్ధికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణానికి రూ.51.34కోట్లు కేటాయించారని, అలాగే రూ.120కోట్లతో మైలవరం నుండి శాశ్విత నీటి పథకం, రూ.163కోట్లతో ప్రధాన కాలువల ఆధునీకరణ. 24వేల మందికి రూ.1000కోట్లతో మౌళిక వసతులలో ఇంటి నిర్మాణం, రూ.119కోట్లతో త్రాగునీటి పైప్‌లైన్‌ల ఆధునీకరణ, రూ.53కోట్లతో ఆర్టీపీపీ-రామేశ్వరం హైవే బ్రిడ్జి, రూ.5కోట్లతో ఆర్టీసీ బస్టాండు ఆధునీకరణ, రూ.20.50కోట్లలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి, రూ.24కోట్లతో ఎస్సీఎస్ఆర్ కళాశాల నూతన భవణాల ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. అడిగిందే తడువుగా ముఖ్యమంత్రి ప్రొద్దుటూరు అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తే అందుకు ఎంపీ అవినాష్‌రెడ్డి పూర్తి సహాయసహకారాలు అందించారని, వారి వద్దకు నేను ఎప్పుడు కృతజ్ఞుడినే అన్నారు. ఆర్టీసి చైర్మెన్ మల్లికార్జునరెడ్డి, ఆప్కాబ్ చైర్మెన్ మల్లె ఝాన్సీరాణి, జడ్పీ చైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథ్‌తెడ్డి, మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, కోనేటి సునంద, జింకా విజయలక్ష్మి, పోరెడ్డి నరసింహారెడ్డి, కల్లూరు నాగేంద్రారెడ్డి, బి.నాగరాజు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహా రెడ్డికి ఐటా సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : విద్య, ఉపాధ్యాయ సమస్యలపై ఎనలేని కృషి చేస్తున్న ఉద్యమ నేపథ్యం గల నాయకుడు కత్తి నరసింహారెడ్డికి పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఐటా రాష్ట్ర శాఖ పక్షాన సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని ఐటా రాష్ట్ర అధ్యక్షులు యస్.అబ్దుల్ రజాక్ పేర్కొన్నారు. ఐటా జిల్లా కార్యాలయం, కడప నందు ఏర్పాటు చేసిన ఐటా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు యస్.అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ మన రాష్ట్రం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, ఉపాధ్యాయ వర్గాల పై తీసుకుంటున్న విధాన పరమైన నిర్ణయాలు విద్యా వ్యవస్థను, ఉపాధ్యాయ లోకానికి తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడుతున్నది..ఇలాంటి సమయంలో బడుగు బలహీన మైనారిటీ వర్గాల నిరుపేదల చదివే ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ కోసం ఉపాధ్యాయుల న్యాయబద్ధమైన హక్కుల సాధన కోసం, ఉర్దూ విద్య, పాఠశాల, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి శాసన మండలిలో ప్రభుత్వ విధానలపై ప్రశ్నించి, పోరాటం చేస్తున్న ఉద్యమ నేత కత్తి నరసింహారెడ్డి నాయకత్వం నేడు ప్రతి ఉపాధ్యాయుడు కోరుకుంటున్నారని నేడు సంపూర్ణ మద్దతు ప్రకటించి వారి గెలుపుకు కోసం పూర్తి సహాయసహకారాలు అందిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన మైనారిటీ నిరుపేదల ప్రభుత్వ విద్యారంగానికి పరిరక్షించే వారినే తిరిగి ఎన్నుకునే విధంగా సిద్దంగా ఉండాలని, తిరిగి పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాపై పూర్తి విశ్వాసంతో మద్దతు ప్రకటించిన ఐటా సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటా రాష్ట్ర ఉపాధ్యక్షుడు షాకీర్, ఎస్టియూ రాష్ట్ర కార్యదర్శి యస్.యం.డి.ఇలియాస్ బాషా, ఐటా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నజీర్ బాషా, అబ్బాస్ అలి, ఎస్టియూ రాష్ట్ర కౌన్సిలర్ పి.సనావుల్లా, ఎస్టియూ జిల్లా ఆర్థిక కార్యదర్శి యస్.మహబూబ్ బాషా,ఐటా జిల్లా మహిళా కార్యదర్శి మహబూబ్ చాంద్, ఎస్టియూ కడప నగరపాలక అధ్యక్షుడు సాదిక్, ఫకృద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

కరోనా నివారణపై వ్యాస రచన పోటీలు

విధాలాంధ్ర - పులివెందుల: పట్టణ పరిధిలోని రమనప్ప సత్రం ఉన్నత పాఠ శాల(నాక్ బిల్డింగ్ దగ్గర)లో 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలులో భాగంగా మంగళవారం విద్యార్థులకు కరోన నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వ్యాసరచన పోటీలు అలాగే కాలుష్య నియంత్రణ పై చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మహేశ్వరరెడ్డి ,తెలుగు ఉపాధ్యాయులు సిద్దయ్య ,గ్రంథాలయ అధికారి కృష్ణ కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు. **సింహాద్రిపురంలో:** సింహాద్రిపురం గ్రంథాలయంలో మంగళవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలను పుర స్కరించుకుని లైబ్రేరియన్ వరలక్ష్మి పర్య వేక్షణలో పుస్తక ప్రద ర్శన ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులుకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠకులు పాల్గొన్నారు.

మఠంలో దుమ్ము ,కాలుష్యంతో వాహనదారులు, ప్రజల కష్టాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలోని స్థానిక ఐదు రోడ్ల కూడలి నుండి మల్లెపల్లె రోడ్డు, బద్వేల్ రోడ్డు, బ్రహ్మంసాగర్ రోడ్డులలో నిత్యం వాహనాలు రవాణా వ్యవస్థ రాకపోకలతో దుమ్ము కాలుష్యంతో ప్రజలు తీవ్రస్థాయిలో ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు మట్టి ఇటీవల బ్రహ్మంగారి మఠం పుణ్యక్షేత్రం పరిధిలోని మట్టి రవాణ జరిగింది. గత రెండు రోజులుగా డ్రైనేజి కాలువలకు మట్టి తోలడంతో రోడ్లపై దుమ్ము అంతా కాలుష్యం ప్రజలకు తప్పడం లేదు. పాఠశాలలకు వెల్లే విద్యార్థులు దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నారు. ట్యాంకుల ద్వారా నీళ్లని రోడ్లపై చల్లించే ప్రయత్నం చేయాలని అటు ప్రజలు కోరుతున్నారు. పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తులతో రాకపోకలతో దుమ్ము కాలుష్యం తీవ్ర స్థాయిలో పెరుగుతుందని, ఇప్పటికైన సంబంధించిన అధికారులు పరిష్కారం చూపాలని అటు గ్రామస్థులు, వ్యాపారవేత్తలు, భక్తులు కోరుతున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే అజెండా

13, 14 వార్డులలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పర్యటన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నగర పంచాయతీ పరిధిలోని 13, 14 కౌన్సిల్ వార్డులలో చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య ఆయా వార్డుల కౌన్సిలర్లు కోకోకోలా గౌస్, ఆర్ఎస్ షాహీద్‌తో కలిసి మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి కాలినడకన పర్యటించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వారు సమస్యలను అడిగి తెలుసుకుంటూ సంక్షేమ పథకాలు అమలవుతున్న తీరుపై ఆరా తీశారు. వార్డులలో కలియతిరుగుతూ ప్రతి ఒక్కరినీ పేరుపేరున పలుకరిస్తూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను మంచినీరు అందుతున్న తీరు, పారిశుధ్యం పనులు కొనసాగుతున్న విధానంపై అడిగి తెలుసుకున్నారు. అలాగే వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది అందిస్తున్న సేవలపై ఎమ్మెల్యే ప్రజలకు ప్రశ్నలు సంధించి వారి ద్వారా సమాధానాలు సేకరించారు. పర్యటనలో నేతలకు తేనేటి విందు ఇచ్చేందుకు పలువురు వైకాపా శ్రేణులు పోటీలు పడ్డారు. విద్యుత్ తీగలు సరిచేయాలని కొందరు గతంలో ఏర్పాటు చేసిన సిమెంటు రోడ్లు ఎత్తు పల్లాలతో ఉన్న కారణంగా వర్షపునీరు నిలుస్తోందని తద్వారా అసౌకర్యంఏర్పడుతోందని మరికొందరు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వారి వినతులను సావధానంగా ఆలకించిన ఎమ్మెల్యే సమస్యలను పరిష్కరించాలని అక్కడే ఉన్న సదరు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నాయకులకు బాణాసంచా పేలుళ్ళు, పూలమాలలతో ఘనస్వాగతం లభించింది. నాయకులను పలువురు దుశ్శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల ఇన్‌చార్జి సురేంద్రారెడ్డితో పాటు షర్ఫుద్దీన్, సూర్యనారాయణరెడ్డి, మహ్మద్ రఫీ, పెన్నా రషీద్, ఆలీ, కల్లె వెంకటేష్, ఎరికల్‌రెడ్డి, జక్కు చెన్నకృష్ణారెడ్డి, టైలర్ శివ, అబ్దుల్, గఫూర్, మాబువల్లి, మున్సిపల్ కమీషనర్ జగన్నాథ్, ఏఈలు సురేష్‌బాబు, సందీప్, విద్యుత్ ఏఈ సుబ్బారావు, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, మండల ఆర్ఐ సాంబశివారెడ్డి, మెప్మా సీఓ విమల పాల్గొన్నారు.

బిజెపి, జనసేన జతకడితే మిగిలేది బూడిదే: తులసిరెడ్డి

విశాలాంధ్ర -వేంపల్లి:. బిజెపి జనసేన పార్టీలు జతకడితే చివరకు మిగిలేది బూడిదేనని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి పేర్కొన్నారు. ఇటీవల ప్రధాని మోదీ విశాఖ పర్యటన సందర్భంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కలుసుకోవడం పట్ల ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన అంశాల విషయంలో బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు తీరని అన్యాయం చేసిందన్నారు. అటువంటి పార్టీతో జతకట్టణం ఏమిటని జనసేన అధినేతను ఆయన ప్రశ్నించారు. విభజన సందర్భంగా అప్పటి యూపీఏ ప్రభుత్వం 25 రకాల అంశాలను చట్టబద్ధంగా రూపొందించారన్నారు. కానీ బిజెపి ఎనిమిదిన్నర సంవత్సరాల కాలంలో ఒకటి కూడా నెరవేర్చకపోవడం దుర్మార్గమన్నారు. ఇందులో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా పోలవరం నిర్మాణ బాధ్యత విశాఖ చెన్నై పారిశ్రామిక కారిడార్, దుగరాజ పట్నం ఓడరేవు కడప ఉక్కు పరిశ్రమ ప్రధానంగా ఉన్నాయన్నారు. వీటిపై ఇంతవరకు బిజెపి ప్రభుత్వం ఉసెత్తకపోవడం వెనుక దాగి ఉన్న అంతర్యామేమిటని ఆయన మరోసారి ప్రశ్నించారు. విభజన అనంతరం అధికారం చేపట్టిన టిడిపి వైసిపి పార్టీలు కూడా విభజన అంశాలపై నోరు మెదపలేదన్నారు. రెండు పార్టీలకు తోడు ఇప్పుడు జనసేన తోడవడం చూస్తే కలిస్తే యోగి యోగి కలిసి రాసుకుంటే బూడిద రాలినట్లు అన్న చందంగా ఉందన్నారు. విభజన అంశాలు నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర ప్రజలకు అర్థమైంది అన్నారు. ఆంధ్రప్రదేశ్ హామీల విషయాలలో ఇటీవల భారత్ జూడో యాత్ర సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కు వచ్చిన తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. అధికారం చేపట్టగానే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదాపై తొలి సంతకం చేస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాదు అధికారంలోకి రాగానే వంట గ్యాస్ సిలిండర్ ధర రూ.500లు, అలాగే ఒక్కో రైతుకు మూడు లక్షల వరకు రుణమాఫీ తదితర అమలు చేస్తామని కూడా రాహుల్ హామీ ఇచ్చారని తులసిరెడ్డి వెల్లడించారు. ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే ఆంధ్రప్రదేశ్ రూపు రేకులు మారిపోతాయని, ప్రజల ఆకాంక్ష కూడా నెరవేరుతుందని తులసిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర పుస్తక సంచార వాహనాన్ని ప్రారంభించిన సీఐ నాగరాజు

విశాలాంధ్ర-కడప రూరల్ : విశాలాంధ్ర పబ్లికేషన్స్ సంబంధించిన పుస్తక సంచార వాహనాన్ని మంగళవారం పాత కలెక్టరేట్ వద్ద వన్‌టౌన్ సిఐ నాగరాజు, ఏపియుడబ్లుజే జిల్లా అధ్యక్షులు పల్లేటి రామ సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యా ర్థులు ప్రతిభ పాఠవాలతో ముందుకు వెళ్ళాలంటే పుస్తక పఠనం ఎంతో అవసరమని, విద్యార్థులు వారి కలలను సాకారం చేసుకోవ డానికి విశాలాంధ్ర పబ్లికేషన్స్ ఎంతో సహకారాన్ని అందిస్తుందని కొనియాడారు. బంగారు భవిష్యత్తు కోసం నేటి విద్యార్థులు విశాలాంధ్ర బుక్‌హౌస్‌ను సందర్శించడమే కాకుండా ఇలాంటి సంచార వాహనాలను కూడా ఉపయోగించకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర పబ్లికేషన్స్ మేనేజర్ కొత్తకోట వెంకటాద్రి, శంకర్, సుధాకర్ పాల్గొన్నారు.

సజ్జలను కలిసిన లేపాక్షి చైర్ పర్సన్

విశాలాంధ్ర-జమ్మలమడుగు : వై యస్ ఆర్ కడపజిల్లా ప్రొద్దుటూరు లో కూరగాయల మార్కెట్ భూమి పూజకు విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ని కడప స్టేట్ గెస్ట్ హౌస్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) చైర్ పర్సన్ శ్రీమతి బడిగించల విజయలక్ష్మి మరియు చేనేత సమస్యల పరిష్కార కమిటీ మాజీ సభ్యులు వైసిపి నాయకులు చంద్రమౌళి కలిశారు. చేనేత కార్మికుల, మరియు హస్త కళాకారులు యొక్క సమస్యలను తెలిపి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. దీనిపై సజ్జల రామకృష్ణారెడ్డి సానుకూలంగా స్పందించారని వైస్సార్సీపీ నాయకులు చంద్రమౌళి తెలిపారు.

చిన్నారుల్లో సృజనాత్మక శక్తిని తెలికితీయాలి

బాలల దినోత్సవం సందర్భంగా గవర్నర్‌చే ప్రశంసాపత్రం

విశాలాంధ్ర-అట్లూరు : చిన్నారుల లో సహజంగానే ఎంతో ప్రతిభా పాఠవాలు దాగి ఉంటాయని వారి లో సృజనాత్మ కత శక్తిని వెలికితీసి ప్రోత్సహిస్తే వారు భవిష్యత్‌లో బాగా రాణించి బంగారుబాటలు వేస్తార ని తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించి వారికి బంగారు భవిష్యత్‌ను అందించాలని రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ అన్నారు. సోమవారం విజయవాడలోని డయాబెటీస్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఛారిటీ ట్రస్టు వారు డయాబెటిక్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు వారు నిర్వహించిన రాత పరీక్షలో ప్రతిభ కనబరిచిన విజయవాడ గోశాల శ్రీచైతన్య స్కూల్ నందు జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా అట్లూరు మండలం రెడ్డిపల్లె గ్రామానికి చెందిన కీ.శే. కలివికోడి డబ్బుగొట్ల ఐతయ్య యాదవ్ మనువడు డబ్బుగొట్ల భువన్‌కుమార్ యాదవ్ 6వ తరగతి విద్యార్థికి రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో పాటు బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు డబ్బుగొట్ల వెంకటేష్‌యాదవ్, ఆయన సతీమణి భారతి యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఇంకా ఎన్నో విజయాలు అందుకొని పాఠ శాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దుదాం

విశాలాంధ్ర - పులివెందుల: వైయ స్సార్ జిల్లాను బాలల స్నేహ పూర్వక జిల్లాగా తీర్చి దిద్దు దామని ఆదర్శ పాఠ శాల కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి పిలుపునిచ్చారు. రైడ్స్ చైల్డ్ లైన్ . 1098 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాల వేడుకలను స్థానిక ఆదర్శ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓబుల్ రెడ్డి మాట్లాడు తూ క్రమం తప్పకుండా విద్యార్థులను పాఠశాలలకు పంపాల్సిన బాధ్య త తల్లిదండ్రులపై ఉందన్నారు. కార్యక్రమంలో చైల్డ్ లైన్ సే దోస్తీ కోఆర్డినేటర్, సభ్యులు భవాని మంజులవాణి, పుష్పరాజ్, పాల్గొన్నారు.

సీనియర్ టీడీపీ నాయకునికి మాతృవియోగం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాజంపేట నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకుడు బండారు రత్నసభాపతి ముఖ్య అనుచరుడైన మోదగల పెంచలయ్య తల్లి మోదగల శేషమ్మ (95) మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు స్వర్గస్తులయ్యారు. ఈమె కు నలుగురు సంతానం, ముగ్గురు కుమారు లు, ఒక కుమార్తె. మోదగల పెంచలయ్య రెండవ కుమారుడు. తన స్వయం శక్తితో రాజంపేట అన్నమాచార్య కాలేజీ ఏర్పాటు చేసి అంచెలంచెలుగా ఎదుగుతూ నియోజకవర్గ స్థాయి నాయకుడుగా పేరు సంపాదించారు. అయితే వారి తల్లి మృతి చెందడంతో టీడీపీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. శేషమ్మ మృతికి రాజంపేట నియోజకవర్గం టీడీపీ అసెంబ్లీ ఇన్‌చార్జి బత్యాల చెంగల్‌రాయుడు తమ ప్రగాఢ సంతాపాన్ని కుటుంబానికి సానుభూతి తెలిపారు. రాజంపేట సీనియర్ టీడీపీ నాయకుడు ఎద్దుల సుబ్బరాయుడు, ఒంటిమిట్ట మండలం సీనియర్ టీడీపీ నాయకుడు మామిడి శ్రీనివాసులు, ఒంటిమిట్ట మండల టీడీపీ అధ్యక్షుడు గజ్జెల నరసింహారెడ్డి, ఎలక్ట్రికల్ క్లాస్1 కాంట్రాక్టర్ ఎస్.వి.రమణ, మండల సీనియర్ కాపునాయకుడు కొత్తపల్లె వెంకటయ్య, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు, శేషమ్మ మృతికి సంతాపం వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. బుధవారం వారి స్వగృహంలో అంత్యక్రియలు జరుగుతాయని వారి కుటుంబీకులు తెలిపారు.

అసాంఘీక కార్యక్రమాలపై ఉక్కు పాదం: సీఐ



విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండలంలో ఎవరైనా అసాంఘీక కార్యక్రమాలు ఎర్రచందనం, ఇసుక అక్రమ రవాణా, గ్యాంబ్లింగ్ తదితరాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని వారిపై కేసులు నమోదు చేస్తామని నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ పురుషోత్తమరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట సర్కిల్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరిం చారు. ఇక్కడ పనిచేస్తున్న రాజాప్రభాకర్ బదిలీపై కడప వీఆర్‌కు వెళ్లారు. అన్నమయ్య జిల్లా వీఆర్‌లో ఉన్న పురుషోత్తమరాజును ఒంటిమిట్ట సీఐగా బాధ్యతలు చేపట్టారు. ఆయన ముందుగా ఒంటిమిట్ట కోదండరామాలయాన్ని దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబల్ సత్యనారాయణ, కానిస్టేబుల్ రవిరెడ్డి, హెూంగార్డు బలరాం, వారి సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



మార్నింగ్‌విజిట్‌లో కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ జి. సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ మార్నింగ్ విసిట్‌లో భాగంగా 33వ (బళ్లారి స్ట్రీట్)డివిజన్ తనిఖీ చెశారు. మెయిన్ రోడ్ స్వీపింగ్ క్రమం తప్పకుండా చేయాలని రోడ్లపైన గర్భజ్ పాయింట్స్, లేకుండా తొలగించాలని డోర్ టూ డోర్ గార్బజ్ కలెక్షన్ క్రమం తప్పకుండ చెయాలని తడి మరియు పొడి చెత్త ను వెరు చేయుట పై ప్రజలకు అవగాహనా కల్పించాలని సూచించారు. డివిజన్ లోని అన్ని విధులు తిరిగి కాలువలు రోడ్లు కూడా శుభ్రంగా ఉండాలని కాలువల్లో బ్లాకేజీ లేకుండా తీయించాలని రోడ్లపై పేపర్స్ ఫుడ్ కవర్లు వంటివి కనపడకుండా తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ పర్యటనలో డివిజన్ ఇంచార్జ్ గౌస్ బాషా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - చెన్నూరు : భారతదేశ ప్రథమ ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి చెన్నూరు సహకార బ్యాంక్ మేనేజర్ గంగిరెడ్డి పుష్పాలంకరణ చేసి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ప్రతిరోజు గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం ద్వారా అనేక విషయాలను తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. వారోత్స వాల సందర్భంగా చెన్నూరు గ్రంథాలయంలో దేశ నాయకులు మరియు స్వాతంత్రోద్యమ నాయకుల పుస్తకాలతో పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, విజేత మహిళామండలి నిర్వాహకురాలు జి.అరుణ కుమారి, గ్రంథాలయ అధికారి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర -మైలవరం : మహిళలు ఆర్థికపరమైన విషయాలపై అవగాహన పెంచుకోవాలని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వెంకట రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం మండల కేంద్రమైన మైలవరం లోని వెలుగు కార్యాలయం లో డిఆర్‌డిఏ - వైస్సా ర్ క్రాంతి పథం, దాల్మియా భారత్ ఫండేషన్ మరియు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ భాగస్వామ్యం తో మండలం లోని 34 స్వయం సంఘాలకు రూ. 2.62 కోట్లఋణ మంజూరకు సంబందించిన చెక్ లను పంపిణీ చేశారు. దాల్మి యాభారత్ ఫౌండేషన్ అధికారు లు రామరాజు,శ్రీనివాసులు మాట్లాడుతూ రుణాలను జీవనోపాదుల పెట్టుబడుల కోసం వినియోగించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ క్రాంతి పథం ఏరియా మేనేజర్ శ్రీహరి, గురుదేవి, వెలుగు సిబ్బంది మొదలైన వారు పాల్గొన్నారు.

వాలంటీర్ల పోస్టులకు నోటిఫికేషన్

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని మల్లెపల్లె, తోట్లపల్లి పంచాయతీలకు గ్రామ వాలంటీర్లకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని ఎంపీడీఓ ఆఫీస్ సూపరిండెంట్ రామాంజినేయులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మల్లెపల్లె బీసీ జనరల్, తోట్లపల్లె ఓసీ జనరల్ అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఆన్‌లైన్ ద్వారా ధఋఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. 15వ తేది నుండి 17వ తేది వరకు ధరఖాస్తు చేసు కోవాలని అన్నారు. 18సంవత్సరాల నుండి 30సంవత్స రాల లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పధకాలను ప్రజలకు చేరవేసే విధంగా గ్రామస్థాయి వాలంటరీ నియామకం చేయడం జరుగుతుందని ఆయన ఒక ప్రటకనలో తెలిపారు.

గ్రంథాలయంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - లింగాల : గ్రంథాలయవారోత్సవాలలో భాగంగా మంగళవారం లింగాలలో లైబ్రరియన్ జయమ్మ ఆధ్వర్యంలో గ్రంథాలయం ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా లింగాల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రామిరెడ్డి, చలామరెడ్డిలు మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా అపార జ్ఞానాన్ని పొందవచ్చునన్నారు.ప్రజలు విద్యార్థులు గ్రంథాలయా లను ఉపయోగించుకోవాలన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని కూరగాయల మార్కెట్ భూమిపూజ ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి రోజాకు కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ సెయిల్ ఆధ్వర్యంలో నిర్మించాలని, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కల్పించాలని, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ అందించాలని, నిరుద్యోగులకు అన్ని విధాల ఉద్యోగ, ఉపాధి, అవకాశాలు కల్పించాలని అఖిలభారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్)నాయకుడు గంజికుంట నాగరాజు డిమాండ్ చేయగా, అలాగే ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్ వక్ఫ్‌బోర్డ్ ఆస్తులు ఆక్రమణదారుల నుండి కాపాడాలని అక్కడి నుండి వచ్చే ఆదాయాన్ని ముస్లిం, మైనార్టీలకు కేటాయించాలని వారి అభివృద్ధికి సహకరించాలని, అలాగే ఉర్దూ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, మైనార్టీలకు సబ్సిడీ రునాలు ఇవ్వాలని, దుల్హన్ పథకం అమలుకు షరతులు ఎత్తి వేయాలని ముస్లిం మైనార్టీల సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడానికి ప్రయత్నం చేయడగా పోలీసులను అడ్డుపెట్టుకొని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి గారు ముందస్తు అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటని వారు పేర్కొన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని వారు పేర్కొన్నారు.

ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు సీపీఐ పాదయాత్ర

సీపీఐ జిల్లా కార్యదర్శి జి.చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకై డిసెంబరు 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు జమ్మలమడుగు కన్యతీర్థం శిలాఫలకం నుండి కడప కలెక్టరేట్ వరకు సిపిఐ నేతృత్వంలో పాదయాత్ర చేపడుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి జి.చంద్ర పేర్కొన్నారు. మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీగా ఉన్న కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయన్నారు. వైయస్సార్ హాయంలో ఏర్పాటుచేసిన బ్రహ్మణి ఉక్కు పరిశ్రమ అవినీతి అక్రమాలతో అటకెక్కిన నేపథ్యంలో రాష్ట్ర విభజన సందర్భంగా జిల్లాలో ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని పాలక ప్రభుత్వాలు చెప్పినప్పటికీ ఆచరణలో సాకారం కాలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సెయిల్ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు జగన్ ప్రభుత్వం ఒత్తిడి తేకుండా ప్రైవేట్ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని నమ్మబలకి ప్రహరీ గోడ నిర్మాణం మాత్రమే చేపట్టారని ఆరోపించారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ కై కేంద్రంపై పోరాడకుండా, శంకుస్థాపన చేసిన ప్రైవేట్ రంగ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం లేకుండా జగన్ ప్రభుత్వం దగా చేస్తున్నదని మండిపడ్డారు. సీఎం జగన్మోహన్ రెడ్డి మోసపూరిత విధానాలను ఎండగట్టుతూ చిత్తశద్ధితో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని డిసెంబర్ 9వ తేదీ నుండి 19వ తేదీ వరకు కన్యతీర్థం వద్ద గల శిలాఫలకం నుండి జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, చెన్నూరు మీదుగా కడప కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. పాదయాత్ర ప్రారంభం నుండి ముగింపు వరకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. ఓబులేసు, జి.ఈశ్వరయ్య తదితర నాయకులు పాల్గొంటున్నట్లు వివరించారు. ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని ఈ నెల 17న కడప ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యల పరిష్కారం కోసం, నీటిపారుదల ప్రాజెక్టుల పరిపూర్తికి, గ్రీన్ ఎక్స్ప్రెస్ హైవే నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేపట్టాలని సిపిఐ జిల్లా సమితి సమావేశం నిర్ణయించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి యస్. వెంకటశివ, జిల్లా కార్యవర్గ సభ్యులు పి. కృష్ణమూర్తి, సి.సుబ్రమణ్యం, ఆంజనేయులు, బషీరున్నిసా, విజయలక్ష్మి, కేసీ బాదుల్లా, గంగాసురేష్, జిల్లా సమితి సభ్యులు సావంత్ సుధాకర్, పి.మల్లికార్జున, వలరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పుస్తకం ఎంతో విలువైనదే

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాల య వారోత్సవాలు భాగం గా ఆ శాఖ గ్రంథాల యాధికారిని ఎస్ నాగాం జలి పుస్తక ప్రదర్శనను మంగళవారం నిర్వహించారు పాఠశాలల విద్యార్థులు పాఠకులు ఈ ప్రదర్శనను తిలకించారు. ఇందు పురాణములు నవలలు కాంపిటీటివ్ బుక్స్ దేశ నాయకులు చరిత్రలు పిల్లల పుస్తకములు గ్రంథాలయంలోని పుస్తకాలు తిలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సబ్ జైల్ అధికారి డి గంగాధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలోని ప్రతి పుస్తకం ఎంతో విలువై నదని ఆయన తెలిపారు.గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞానం పెంపొందించుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి గ్రంథాలయా లు విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.. ఈ కార్యక్రమానికి జైల్ సిబ్బంది ఎస్. శంకరయ్య గ్రంథాలయ పాఠకులు జాషువా రాజు ప్రవీణ్ నాగేంద్ర శీను సుబ్బయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అత్యాపట్యా పోటీల్లో కడప జిల్లా జట్టు మూడవ స్థానం

విశాలాంధ్ర-సిద్దవటం : విజయవాడ రైల్వే స్టేడియం లో గత రెండు రోజుల పాటుగా జరుగుతున్న అత్యా పట్యా అండర్ -17 నాకౌట్ కం లీగ్ పోటీల్లో మంగళవారం కడప జిల్లా జట్టు మూడవ స్థానాన్ని సాధించినట్లు అసోసియేష న్ కార్యదర్శి దేవేంద్ర తెలిపారు. రాష్ట్రంలోని 12 జిల్లాలు ఆత్యా పాత్యా పోటీల్లో పాల్గొన్నాయన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన నాకౌట్ కం లీగ్ అత్యా పట్యా పోటీల్లో గుంటూరు మొదటి స్థానాన్ని, విశాఖపట్నం రెండవ స్థానాన్ని సాధించగా కడప జిల్లా జట్టు మూడవ స్థానాన్ని సాధించిందన్నారు. కడప జిల్లా జట్టులో సిద్దవటం జెట్పీ ఉన్నత పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ రెడ్డమ్మ పాల్గొన్నారు.

సమగ్ర వివరాలతో హాజరు కావాలి

విశాలాంధ్ర -మైలవరం : నేడు మండల కేంద్రమైన మైలవరం లోని మండల అభివృద్ధి కార్యాలయంలో జరుగు మండల సర్వసభ్యాసమా వేశానికి అధికారులు పూర్తి సమాచారం తో తప్పకుండ హాజరు కావాలని మండల అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి అధికారులను ఆదే శించినట్లు తెలిపారు. ప్రజాప్రతి నిధులు అడిగే సందేహాలకు సమగ్ర వివరాలు తెలపాలని అన్నా రు. ముఖ్యంగా హౌసింగ్ , విద్యుత్, నీటి మరియు పారిశు ద్యం మొదలైన శాఖాధికారు లు తప్పకుండ హాజరు కావాలని అలాగే మండలం లోని సర్పంచ్‌లు కూడా ప్రజా సమస్యల పరిష్కరానికి సహకారం అందించాలని కోరారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని గండ్లూరు గ్రామంలోని శివాలయం నందు దేవగుడి శంకర్‌రెడ్డి మరియు సుబ్బరామిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నెల్లూరు నారాయణ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలుగుదేశం మండల కన్వీనర్ గండ్లూరు నాగేశ్వరరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ శిబిరం నందు సాధారణ వ్యాధులు, ఎముకలు, కీళ్లు, కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి నెల్లూరులోని నారాయణ హాస్పిటల్ నందు ఆపరేషన్‌లు చేయబడుతుందని, పూర్తి ఖర్చులు హాస్పిటల్ వారే భరిస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ అభినందనీయం: తుంగా

విశాలాంధ్ర- యర్రగుంట్ల : పేద ప్రజల ఆరోగ్యాల పరిరక్షణలో భాగంగా భారతి సిమెంట్ పరిశ్రమ యాజమా న్యం ఉచిత కంటి వైద్యశిబిరాలు నిర్వహి స్తుండడం అభినందనీయమని పురపాలిక 5వ వార్డు కౌన్సిలర్, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ తుంగా వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఇటీవల భారతి యాజమాన్యం 3వ వార్డు సచివాలయంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ రోజు నిర్వహించిన పరీక్షలలో అవసరమైన వారికి మంగళవారం కంటి అద్దాలను అంద జేశారు. కార్యక్రమంలో పాల్గొన్న తుంగా మాట్లాడుతూ వైద్యం ఖరీదైన నేపథ్యంలో భారతి సిమెంటు యాజమాన్యం ఉచితంగా వైద్య సేవలందించేందుకు ముందుకు రావడం హర్షనీయమన్నారు. పరిశ్రమలు సమాజ సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను విధిగా చేపట్టాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డితో పాటు సచివాలయ ఉద్యోగులు హారిక, హిమబిందు, భార్గవి, విజయకుమార్ పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌ఏఫ్‌యూలో బిర్సా ముండా జయంతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆదివాసి గిరిజన నాయకుడు, జానపద నాయకుడు, స్వాతంత్ర సమర యో ధుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో రిజిస్టర్ ప్రొఫెసర్ ఈసీ సురేంద్రనాథ్ రెడ్డి అయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. రిజిస్టర్ ప్రొఫెసర్ ఈసీ సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ స్వరాజ్యం కోసం ఆదివాసుల గిరిజనుల ఆత్మగౌరవం కోసం వారి హక్కుల కోసం పోరాడుతూ అతి చిన్న వయస్సులో ప్రాణత్యాగం చేసిన బిర్సా ముండా దేశ స్వాతంత్రపోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్టర్ రాజేష్ కుమార్ రెడ్డి, సూపర్డెంట్ పవన్ కుమార్ రెడ్డి, నేషనల్ టీమ్ మెంబర్స్, ఎన్ఎస్ఎస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే సుధా

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : ప్రజల వద్దకే సంక్షేమ ఫలాలు ఉండే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి పాలన సాగిస్తు న్నారని బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా పేర్కొన్నారు. మంగళవారం పోరుమామిళ్ల మండలం గానుపెంట తాను పెంట పంచాయతీలోని యనమల నాగయ్య పల్లె గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్థానిక నాయకులతో కలిసి ప్రతి గడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. అదేవిధంగా ఆయా గ్రామ పంచాయతీలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని ఆ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ రావు, వైస్ ఎంపీపీ సీ భాష, రాజశేఖర్, రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాశ్ రెడ్డి, గాను పెంట సర్పంచ్ వీరభద్రయ్య ,ఎంపిటిసి రమణ, ఎంపీడీవో నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రేణులతో భూపేష్ భేటీ

పార్టీ పటిష్టతపై సమాలోచన
అధికార పార్టీ అసమ్మతి నేతలపై ప్రత్యేక దృష్టి
క్రియాశీలక వ్యవహారానికి ఇన్‌చార్జి దిశానిర్దేశం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యుడు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులతో భేటీ అయి సమాలోచనలు జరిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో క్షేత్రస్థాయి నుండి పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన అంశాలు, అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన ముఖ్య కార్యకర్తలు, నేతలతో చర్చలు జరిపారు. గత సార్వత్రిక ఎన్నికల అనంతరం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న వారిని తిరిగి క్రియాశీలకంగా వ్యవహరించేలా చూడాల్సి ఉందని ఆయన సూచించినట్లు తెలిసింది. ముఖ్యంగా ఎర్రగుంట్ల ప్రాంతంలో పేదలు, మధ్యతరగతి ప్రజలు అధిక సంఖ్యలో ఉన్న నేపథ్యంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆయా సామాజిక వర్గాల వారికి చేకూరిన ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో ప్రచారంలోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంటుందని భూపేష్ స్పష్టం చేసినట్లు సమాచారం. అలాగే తటస్థంగా ఉన్న ముఖ్యులపై కూడా ప్రత్యేక దృష్టి సారించి పార్టీలోకి ఆహ్వానించేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై కూడా ఈ భేటీలో చర్చించినట్లు తెలిసింది. అలాగే అధికార పార్టీలోని అసంతృప్తివాదులను గుర్తించి టీడీపీ వైపు వచ్చేలా చూడాల్సిన ఆవశ్యకత కూడా ఉందని భూపేష్ వ్యాఖ్యానించినట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఇదిలా ఉండగా ఇటీవల వరుసగా పార్టీ కార్యాలయంలో శ్రేణులతో భేటీ అవుతున్న భూపేష్ మండలంలో పార్టీ బలోపేతానికి అనుసరించాల్సిన వ్యూహంపై కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. కాగా ఈ భేటీలో పార్టీ మండల పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మాలెపాడు మోహన్‌రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞానానికి కేంద్ర బాండాగారాలు

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : విద్యా దేవాలయం గ్రంథాలయం, నేమ్ తో కూడిన విద్యకు మించిన ఆస్తి లేదని జిల్లా గ్రంథాలయ వారోత్సవాలు కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ లింగాల ఉషారాణి సమగ్ర శిక్ష జిల్లా పథకఅధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం కడప నగరంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జయనగర్ కాలనీ ప్రధానోపాధ్యా యురాలు భాగ్యవతి ఆధ్వర్యంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ ప్రతిరోజు గుడికి వెళ్లే అలవాటు ఉన్నట్లే, ప్రతిరోజు గ్రంథాలయానికి వెళ్లే అలవాటును రోజువారి దినచర్య కార్యక్రమంలో అలవాటు చేసుకోవాలని పేర్కొ న్నారు. 14 నుండి 20 తారీకు వరకు జిల్లా గ్రంథాలయంలో వారోత్సవ కార్యక్రమాలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. వీరందరికీ ఈనెల 20వ తేదీ న వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతి ప్రధానం చేయాలి అన్నారు. చైర్మన్ లింగాల ఉషారాణి గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ మహమ్మద్ ఆజాద్, జిల్లా గ్రంథాలయ సెక్రెటరీ అమిరుద్దిన్, ప్రధానోపాధ్యా యులు భాగ్యవతి, జనవిజ్ఞాన వేదిక సభ్యులు దేవాదతం, మేరీ, సీఆర్‌పీలు ఉపాధ్యాయులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఏఫ్ యూ విద్యార్థులు చరిత్రపూర్వ రాక్ ఆర్ట్‌పై కేస్ స్టడీ

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప జిల్లా ముద్దనూరు మండ లం చింత కుంట గ్రామంలో చిత్రకళా విభా గం, డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు చరిత్ర పూర్వ రాక్ ఆర్ట్‌పై కేస్ స్టడీ కోసం వెళ్లారు. ఈ ప్రదేశం కళ మరి యు సంస్కృతికి ప్రసిద్ధి చెందింది. ఇది 8000 సంవత్సరాల చరిత్రను దాని చారిత్రక ప్రాముఖ్యతతో కలిగి ఉంది. ఇది మధ్యప్రదేశ్‌లోని భీమ్‌వెద్క తర్వాత రెండవ అతిపెద్ద రాక్ ఆర్ట్ సైట్‌గా పరిగణించబడుతుంది. చుట్టూ ఉన్న 15 రాళ్లపై రెండు వందల కంటే ఎక్కువ పెయింటింగ్‌లు మెసోలిథిక్ కాలంలో చేయబడ్డాయి.మరియు విద్యార్థులు రాక్ పెయింటింగ్, రూపం, ఆకారం, ఉపయోగించిన పదార్థాలు మరియు పరిసరాలతో పాటు మానవ బొమ్మ, జంతువులు, సరీసృపాలు మొదలైన వాటితో పాటుగా రాక్ ఆర్ట్ సైట్‌ను అన్వేషించారు.సరైన నిర్వహణ మరి యు పరిరక్షణ అవసరమయ్యే సైట్‌ల గురించి ప్రస్తుత పరిస్థితి గురించి విద్యార్థులు అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. మరియు డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూని వర్సిటీ కడప జిల్లాలో దాగి ఉన్న జామ్‌లను అన్వేషించడానికి అన్ని రకాల సహాయసహకారాలు అందిస్తోంది అని అధ్యాపకులు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పెయింటింగ్ కో కోఆర్డినేటర్ బరున్ మండల్, విద్యార్థులు పాల్గొన్నారు.

దళితుల భూములు లాక్కోవడం దుర్మార్గం : సీపీఐ

విశాలాంధ్ర- బద్వేల్ : గోపవరం మం డలం మడకల వారిపల్లి పంచా యతీ శ్రీనివాస పురం వద్ద అన్న మయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా జగనన్న స్మార్ట్ సిటీ పేరుతో దుర్మార్గంగా సేకరించిన 50 సంవత్సరాలుగా దళితులు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న భూములను తమ బృందంతో కలిసి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ పరిశీ లించారు. అనంతరం మాట్లాడుతూ గతంలో 60, 70 సంవత్సరాల క్రితం దళితులు గిరిజనులు వారి యొక్క అభివృద్ధి కోసం భూములు కేటాయిం చినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం ప్రభుత్వ ప్రజాప్రతినిధులు ఎక్కడ ఖాళీ స్థలాలు కనబడిన ఎక్కడ ప్రభుత్వ భూములు కనపడిన వారి యొక్క స్వార్థం కోసం వివిధ పేర్లతో కబ్జా చేసి లబ్ది పొందుతున్నారని దానికోసం దళితుల భూములను కాజేసి సంపాదన దయంగా ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్నారని పైకి మాత్రం దళితుల కోసం గిరిజన మైనార్టీల కోసం మా ప్రభుత్వం పాటుపడుతుందని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా జెడ్ హెచ్చిసి భూములను దళితులకు దక్కాలని వారికి న్యాయం చేయాలని లేని పక్షంలో లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి జకరయ్య, సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, పట్టణ కార్యదర్శి బాలు, గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య, కార్యవర్గ సభ్యులు వెంకటరమణ, పివి రమణ, నరసింహ, బాబు, ఇమ్మానియేల్, నాగేష్, నాయకులు నాగసుబ్బయ్య, సుబ్బారెడ్డి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన చైర్మన్, డీడీ

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : జిల్లా గ్రంథాల య సంస్థ 55వ వారోత్సవాల సందర్భంగా మంగళవారం విద్యార్థుల కోసం పుస్తక ప్రదర్శనను గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉషారాణి, వయోజన విద్య ఉప సంచాలకులు షేక్ మహ్మద్ ఆజాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకునే విద్యార్థులకు విద్యా బుద్దులు నేర్చుకోవడం కోసం గ్రంథాలయాలు ఎంతో ఉపయోగ పడతాయని ప్రతి ఒక్క విద్యార్థి నీ విద్యార్థులు పుస్తక ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొని వారి మేధా శక్తిని పెంచుకోవాలని సూచిం చారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి అమీరుద్దీన్, సిబ్బంది రాజ్‌కుమార్, బాబ్జీ, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

సినీ హీరో కృష్ణకు ఘన నివాళి



విశాలాంధ్ర - పులివెందుల టౌన్: తెలుగు సినీ హీరో సూపర్ స్టార్ కృష్ణకు మంగళవారం ఘన నివాళులు అర్పించారు. స్థానిక పూలంగల సర్కిల్లో కృష్ణ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కృష్ణ అభిమానులు సోపాల వీర ,కమల్ భాష , వెంకటస్వామి, శ్రీరాములు, హాస్పిట ల్స్ సూరి, జైపాల్ రెడ్డి ,కొండయ్య, నాగభూష ణం ,రాజేష్ ,నాగ శివ, కౌన్సిలర్లు డేనియల్, ఖాదర్ బాషా, పార్నపల్లె కిషోర్, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

భవన నిర్మాణ కార్మికుల పొట్టగొడుతున్న జగన్ సర్కార్:ఏఐటీయూసీ

విశాలాంధ్ర - బి కొత్తకోట : 2019 ఎన్నికల ముందు నాటి ప్రతిపక్ష నాయకుడిగా రాష్ట్రమంతటా పాదయాత్ర చేయు సమయంలో భవన నిర్మాణ కార్మికులకు అనేక హామీలు ఇచ్చి,అధికారంలోకి వచ్చిన జగన్ సర్కార్,ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా దివంగత నేత డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి 2009వ సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులకు తీసుకువచ్చిన సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసి,బోర్డు యొక్క1200 కోట్ల రూపాయల నిధులను తన సొంత పథకాలకు మళ్లించి,రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొడుతున్నదని ఏఐటియుసి గౌరవాధ్యక్షులు ఎస్.మనోహర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు.భవన నిర్మాణ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా బి.కొత్తకోట ఏరియా కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు స్థానిక జ్యోతి చౌక్ నందు ధర్నా మరియు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం వాడుకున్న బోర్డు నిధులను వెంటనే జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు కె.బాలాజీ,ఎస్.గఫూర్,బి.కుమార్, కె.శ్రీనివాసులు,పి.మస్తాన్ ఖాన్,పెదరాయుడు,కార్వింగ్ ప్రసాద్,వల్లి భేగ్,షఫీ,కుమార్ రెడ్డి,జె.బాబాజాన్, జె.ఖాదర వల్లి,నాగిరెడ్డి, శంకర,ఎస్.నాసిర్,పీరాన్ సాబ్,నాగరాజు మరియు అధిక సంఖ్యలో కార్పెంటర్స్ కార్మికులు పాల్గొన్నారు.

వెలుగులో సేవలు అమోఘం: మాజీ ఎమ్మెల్యే వై.టి.ప్రభాకర్ రెడ్డి



విశాలాంధ్ర - మదనపల్లె రూరల్ : మదనపల్లె మండలం,కోళ్ళబైలు పంచాయితీ,అమ్మచెరువు మిట్టనందు గల వెలుగు వృద్ధాశ్రమాన్ని మంగళవారం మడకశిర మాజీ ఎమ్మెల్యే వై.టి.ప్రభాకర్ రెడ్డి,లాయర్ రాధాకృష్ణ,మడకశిర కాంట్రాక్టర్ సుబ్బా రెడ్డిలు సందర్శించారు. ఇందులో భాగంగా వై.టి.ప్రభాకర్ రెడ్డిని,రాధాకృష్ణని,కాంట్రాక్టర్ సుబ్బా రెడ్డిని వృద్ధులు పుష్పగుచ్ఛములతో స్వాగతం పలికారు.అనంతరం వెలుగు సోషల్ వర్కర్ యం.గీత వృద్ధుల గురించి,వృద్ధాశ్రమం యొక్క కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో వై.టి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ ఇంతమంది వృద్ధులకు సేవ చేయడం చాలా ఉన్నతమైన సేవ అనీ,ఇలాంటి వారిని చూసినపుడు మేము కూడా మా వంతు సేవ చేసుకోవాలని చెప్పారు. అనంతరం రాధా కృష్ణ మాట్లాడుతూ ఇటువంటి వృద్ధులకు సేవచేయడం పూర్వ జన్మ సుకృతమని వృద్ధులు ప్రతి ఒక్కరు ఆనందంగా,సంతోషంగా ఉండాలని చెబుతూ ఇలాంటి మహాయజ్ఞం చేస్తున్న ఉదయమోహన్ రెడ్డి అందరికి స్ఫూర్తిదాయకమని చెప్పారు.అనంతరం వృద్ధులకు చీరలు,పిల్లోస్‌ను వై.టి.ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణి చేశారు.వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి,వృద్ధాశ్రమం సూపరింటెండెంట్ యం. ఉదయ కుమార్ రెడ్డి,సోషల్ వర్కర్ యం.గీత సిబ్బంది,వృద్ధులు పాల్గొన్నారు.

కృష్ణ మృతి తెలుగు వారికి తీరని లోటు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సినీ అగ్ర హీరో సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ ఆకస్మిక మృతి ఇటు తెలుగువారిలో, అటు తెలుగు సినీ రంగానికే తీరని లోటు అని కృష్ణ వీరాభిమాని శెన్నంశెట్టి చలపతి (సిసి) తీవ్ర దిగ్భ్రాంతికి లోనై ఆవేదన వ్యక్తం చేశారు. కోడూరు టౌన్ ప్రధాన కూడలలో సినీ హీరో కృష్ణ ఫ్లెక్సీలు వేసి ఆయన చిత్రపటానికి సిసి మరియు అభిమానులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిసి మాట్లాడుతూ నిజజీవితంలో కూడ మంచి మనసున్న మనిషిగా సినీ రంగంలో తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకున్నారన్నారు. కృష్ణ మృతికి సంతాపం, వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఒకే సంవత్సరంలో కృష్ణ కుటుంబంలో ముగ్గురు చనిపోవడం మనసును కలిసి వేసిందన్నారు.సిసి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్పటికి కృష్ణ చిత్రపటంతో ఫ్లెక్సీలు వేసి సిసి తన అభిమానాన్ని చాటుకున్నారు.

ఆర్ ఆర్ కుటుంబం దళిత బాంధవులు

ఆర్ ఆర్ కుటుంబాన్ని విమర్శించే స్థాయి మద్దిరేవులకు లేదు

విశాలాంధ్ర-గాలివీడు : సుదీర్ఘ రాజకీయ కుటుంబం అయిన ఆర్ ఆర్ కుటుంబీకులు దళిత బాంధవులు అని రాష్ట్ర గిరిజన నాయకులు మిట్టే నాయక్,ఎం ఆర్ పి ఎస్ నాయకులు రామకృష్ణ లు పేర్కొన్నారు. సోమవారం ఆర్ ఆర్ కళాశాలలో వారు మాట్లాడుతూ ఆర్ ఆర్ కుటుంబం చిల్లర రాజకీయాలు చేయరని పదవులు ప్రభుత్వాలు శాస్వితంకాదని పదవులు వున్నా లేకపోయినా ఆర్ ఆర్.సోదరులు ప్రజల సేవకు అంకితమయ్యారని అన్నారు.ఆర్ ఆర్.కుటుంబాన్ని విమర్శించే స్థాయి లక్కిరెడ్డి పల్లి ఎంపీపీ సుదర్శన్ రెడ్డికి లేదని స్థాయి కొద్దీ హుందాగా వ్యవహరించాలని హితవు పలికారు. ఇలాంటి చౌకబారు విమర్శలు మాని నియోజకవర్గంలో ప్రశాంతకు పాటుపడాలన్నారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకట నారాయణ రెడ్డి, సర్పంచ్ పార్థసారథి రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య మాజీ సర్పంచులు చిన్నపరెడ్డి, ప్రభాకర్ రెడ్డి,టీడీపి నాయుకులు డాక్టర్ రామచంద్ర రెడ్డి,వీర రాఘవులు, శివప్పనాయుడు,రామంజులు రెడ్డి,భాస్కర్ రెడ్డి, శంకర నారాయణ,కుర్రా వెంకటరమణ, కృష్ణారెడ్డి,మైనార్టీ యువనాయుకులు జక్రియ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ బాలికోన్నత పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో

విశాలాంధ్ర-పీలేరు:-నాడు-నేడు రెండో దశ పనులు త్వరితగతిన ప్రారంభించాలని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి అన్నారు. మంగళవారంస్థానిక మండలంలోని కోటపల్లి జడ్పీ బాలికోన్నత పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. తరగతులను పరిశీలించారు. పదవ తరగతిలో జీవశాస్త్రం క్లాస్ జరుగుతుండగా విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరీక్షించారు. పర్యావరణాన్ని గూర్చి పిల్లలకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులు తరగతులకు వెళ్లే ముందు విద్యార్థులకు అర్థమయ్యేట్లు బోధించడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. అనంతరం పాఠశాల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి నాడు-నేడు రెండవ దశ పనులు ఆలస్యం అయినందువల్ల దశదిశ నిర్దేశించారు. నేడు-నేడు పనులు ఆలస్యం కావడానికి కూలిలే కారణం కావడంతో వేరే కూలీలతో పనులు చేపట్టాలని ప్రధానోపాధ్యాయిని పద్మావతికి సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. అందుకు తగ్గట్టుగా ఉపాధ్యాయులు కూడా బోధించాలని సూచించారు. పై కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి.పద్మావతి, బోధనా సిబ్బంది ఏ.కృష్ణవేణి, వై.లక్ష్మీదేవి, సి.దేవకిదేవి, ఏ.అలివేలు,సి.రాధ, ఎన్.ఉదయశ్రీ, వి.రాగరాణి, బి.అలివేలు, హెచ్.నాగరాణి, కె.జయలక్ష్మి, బి.లావణ్య, ఆర్.అంజలికుమారి, పి.సూర్యబేగం, ఏ.రుక్మిణిమ్మ,ఎం.శైలజ, వై.సుప్రజ, కె.భాస్కర్ రెడ్డి, ఏ.రవీంద్ర, టి.మల్లికార్జున రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ కె.రేణుక, క్రాఫ్ట్ టీచర్ పి.అరుణకుమార్, మ్యూజిక్ టీచర్ ఏ.రెడ్డిరాణి, సి.ఆర్.పి నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

కెవి పల్లి హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర-కెవిపల్లి: భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని కె.వి.పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వై.వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు వై.వి.రమణ మాట్లాడుతూ నెహ్రూజీకి బాలల పట్ల అమితమైన ప్రేమ, వాత్సల్యం ఉండేదని అందుకనే పిల్లలందరూ చాచా నెహ్రూగా పిలిచేవారన్నారు. అందుకే ఆయన జన్మదినమైన నవంబర్ 14వ తేదీని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. బాలల దినోత్సవ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలు, వ్యాసరచన, వకృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో తల్లి తండ్రులు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

డిజిటల్ గ్రంథాలయలను ఏర్పాట్లు చేయడమే సీఎం లక్ష్యం

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాయనారు మధుబాల

విశాలాంధ్ర-పీలేరు:-స్థానిక గ్రంథాలయం. పీలేరు నందు55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగాపుస్తక ప్రదర్శనప్రారంభోత్సవానికిజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాయనారు మధుబాలముఖ్య అతిధి గా హాజరై మాట్లాడుతూ 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఈ నెల 14నుండి 20వరకు ఘనం గా నిర్వహిస్తున్నారని.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు గ్రంథాలయాలను త్వరలో ఆధునీకరించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామనిముఖ్యమంత్రి డిజిటల్ గ్రంథాలయలను ప్రతి సచివాలయ పరిధిలో ఏర్పాటు చేస్తున్న సంగతి గుర్తు చేశారు. ఈ వారోత్సవాల ను విద్యార్థులు పాఠకులు పాల్గొని గ్రంథాలయాల ఉనికి ని నలు దిశలు వ్యాపింప చేయలని కోరారు.గ్రంథాలయ ఆవశ్యకతను ప్రతి పౌరుడు గుర్తించాలని తనవంతు గ్రంథాలయ అభివృద్ధికి పాటుపడాలని ఆమె కోరారు.ఇంకా జరగ బోవు కార్యక్రమాలని పాఠకులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమం లో తాత్కాలిక గ్రంథాలయ అధికారి విజయ కుమార్ సిబ్బంది పాతిమా ప్రియదర్శిని కాలేజ్ విద్యార్థులు , గవర్నమెంట్ కాలేజీ విద్యార్థులు, సీన్‌ఆర్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు హాజరైనారు.

నందలూరులో 'భూమి'కి రెక్కలు

లక్షలు పలుకుతున్న భూముల ధరలు -దోచుకుతింటున్న రియల్టర్లు
అధికారుల అండదండలతో మూడు పువ్వులు ఆరు కాయలుగా ఆక్రమణలు

విశాలాంధ్ర-నందలూరు : నందలూరు మండలం సిటికి తానేమీ తక్కువ కాదంటూ సెంటు భూమి ధర దాదాపు ఆరు నుండి పదహైదు లక్షల పలకడం గమనార్హం. మధ్య తరగతి కుటుంబం సెంటు భూమి కొనాలంటే గల్ఫ్ దేశాలకు వెళ్ళి రావల్సిందేనని వాపోతున్నారు. రోడ్డుకు లోపలి ప్రాంతాలలో పలుకు భూమి ధర మధ్య తరగతి ప్రజల నోట బెరా అనిపిస్తోంది. దీనికంతటికీ స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారులు కారణమని చెప్పుకోవచ్చు. వ్యాపారం కోసం ఒకరి నుండి ఒకరికి టోకను అడ్వాన్సు రూపంలో వేలల్లో పెంచుతూ వ్యాపారాన్ని పెంచుతున్నారు. స్థానికంగా ఏ పరిశ్రమ కాని, అభివృద్ధికి నోచుకోని నందలూరు మండలం, భూమి విషయంలో మాత్రం ఎక్కడా లేని ధర ఇక్కడ కనిపించడంతో మధ్య తరగతి, పేద తరగతి ప్రజలు ఇల్లు కట్టుకోవాలంటే అవయవాలు అమ్ముకోవాల్సిందేనని వాపోతున్నారు. ఇల్లు కట్టుకోవాలంటే కనీసం మూడు సెంట్ల భూమి అవసరం. సెంటు భూమి ఆరు నుండి ఎనిమిది లక్షలు పలకడంతో మధ్య తరగతి ప్రజలు ఇల్లు కట్టుకోవాలనే ఊహకు కూడా వెళ్లలేకపోతున్నామని అంటున్నారు. దీనికి తోడు పేదలకు పంపిణీ చేయాల్సిన అన్యాక్రాంత భూములన్నీ ఇప్పటికే కొంత రియల్టర్లు, మరి కొంత వివిధ పార్టీల నాయకులు భోంచేసేశారు. వేల ఎకరాల ప్రభుత్వ, బంజరు, చుక్కల భూములన్నీ స్వాహా అయినట్లు ఇటీవలే పత్రికలలో రణఘోష సమాచారాలతో కలెక్టరు, ఆర్‌డివో అధికారులు కూడా మండలాన్ని పరిశీలించి ఆక్రమణదారులపై కొరడా ఝులిపించడం జరిగింది. అధికారులు తనిఖీ చేసిన భూములు కొన్ని మాత్రమే, తెలియని భూములు మండల వ్యాప్తంగా వేల ఎకరాలు గద్దల కబంద హస్తాలలో ఇరుక్కుపోయాయి, నాగిరెడ్డిపల్లెలో దారిద్రరేఖకు దిగువున వున్న ఇల్లు లేని పేదలను ప్రభుత్వం ఇటీవల గుర్తించింది. వీరికి పట్టాలు పంపిణీ చేయాలంటే ఇటీవల అధికారులు నల్లతిమ్మాయపల్లెలోని అటవీ ప్రాంత పరిధిలో అనగా నాగిరెడ్డిపల్లె నుండి దాదాపు పన్నెండు కిలోమీటర్ల దూరాన ఒక్కొక్కరికి ఒకటిన్నర సెంటు పంపిణీ చేయడం నిరుపయోగంగా మారింది. ప్రభుత్వం కూడా ఇప్పటివరకు ఇళ్ల స్థలాలను ప్రారంభించిన దాఖలాలు లేవు. ఒకవేళ కట్టి యిచ్చినా నాగిరెడ్డిపల్లె వారు అక్కడికి వెళ్ళి నివాసం వుండేది లేదు. నందలూరు, నాగిరెడ్డిపల్లె పరిసరాల ప్రాంతాలలో వందల ఎకరాలు ప్రభుత్వ భూములు వున్నట్లు సమాచారం వున్నా, ఇక్కడి పేదలకు నోటిలో మట్టే మిగిలింది. ఒకవేళ పేదలు డబ్బులు పెట్టి సెంటు భూమి కొనాలన్నా కొనే పరిస్థితి లేదు. స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎక్కడపడితే అక్కడ నాగిరెడ్డిపల్లె-ఇసుకపల్లె రోడ్డు, నాగిరెడ్డిపల్లె-గొల్లపల్లె రోడ్డు, నందలూరు బస్టాండు-కడప రోడ్డు, నందలూరు బస్టాండు -నీలిపల్లె రోడ్డు, కాలువలు, వ్యవసాయ భూములు, బ్రిడ్జిలు కనుమరుగు చూపులో కనబడకుండా చేశారు. వెంచర్లకు అనుమతులు ఇవ్వకుండా ఉక్కు పాదం మోపాల్సిన స్థానిక పంచాయితీ కార్యాలయాలు రియల్టర్లు దగ్గర లక్షల రూపాయలు దండుకొని విచ్చలవిడిగా అనుమతులు యివ్వడంతోనే కంటికి రెప్ప చాటుగా ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయ లుగా విరాజిల్లుతోంది. అలాగే రిజిష్టరు కార్యాలయంలో కూడా తమ అనునూయులతో తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయడం కూడా గమనార్హం. ఎక్కడికక్కడ స్థానిక పర్యవేక్షణ నుండి జిల్లా స్థాయి పర్యవేక్షణా లోపం కొట్టొచ్చినట్లు కనపడుతూ వుండడంతో ఇటీవలే రిజిస్ట్రేషను ఇలాఖాలో వందల కోట్ల భూ కుంభకోణం వెలుగు చూడడం అధికారులు దీనికంతటికి మూల కారణమని చెప్పుకోవచ్చు.

మంగంపేట బైరటిస్ ప్రాజెక్టు భూసేకరణ వేగవంతం చేయండి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ గిరీషా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన మంగంపేట బైరటీస్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన మంగంపేట బైరటీస్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ వేగవంతం పురోగతి పై రాజంపేట ఆర్ డిఓ, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ మంగంపేట బైరటీస్ ప్రాజెక్టుకు సంబంధించి ఎన్ని ఎకరాలు భూ సేకరణ చేశారు. ఇంకా ఎన్ని ఎకరాలు చేయాలి..ఆర్ అండ్ ఆర్ కు ఎన్ని కోట్లు ఖర్చు చేశారు ఇప్పటి వరకు నష్ట పరిహారం ఎంత ఇచ్చారు, ఎంత పేమెంట్ జరిగిందో వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారు నష్ట పోకుండా వేరిపై చేయాలన్నారు. అన్ని ఒరిజినల్ రికార్డులు పరిశీలిం చి, అర్హులైన వారు ఎవరు నష్ట పోకూడదన్నారు. ఆర్ అండ్ ఆర్ క్లెయిమ్స్ త్వరగా క్లియర్ చేసేందుకు చర్యలు చేపట్టాల న్నారు. 15 రోజుల్లోగా ఈ పనులను పూర్తి చేయాలని రాజంపేట ఆర్ డిఓ, ఓబులవారిపల్లి తహసీల్దార్ ను కలెక్టర్ సూచించారు.ఈ సమీక్షలో రాజంపేట ఆర్డీఓ కోదండ రామిరెడ్డి, ఓబులవారిపల్లి తహసీల్దార్, అధికారులు, పాల్గొన్నారు.

గ్రామాలలో అప్రమత్తంగా ఉండాలి:ఎంపీడీవో

విశాలాంధ్ర - రామాపురం : ప్రస్తుత తుఫాను ప్రభావం అధికంగా ఉండడంతో గ్రామాలలో గ్రామ సాయి అధికారులు ఉండాలని ఎంపీడీవో హైదరవల్లి అన్నారు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం గ్రామ కార్యదర్శిల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బంగాళాఖాతంలో తుపాన్ లో తీవ్రత ఎక్కువగా ఉందని వాటి ప్రభావం వల్లవర్షాలు అధికంగా పడే సూచనలు ఉన్నాయని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆ ప్రవర్తనంగా ఉండాలని అన్నారు. తాగునీరు నాడు నేడు లాంటి అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని ఆయన తెలిపారు. గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులు ఉంటే వారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూసుకునే బాధ్యత గ్రామ కార్యదర్శి లపై ఉందన్నారు. ఈ సమావేశంలో యుపిఆర్డి ఉషారాణి ఎంపీడీవో ఆఫీస్ ఏవో శివశంకర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోపాటు కరాటేకు ప్రాధాన్యతనివ్వాలి

- విజయభారతి హైస్కూల్ కరస్పాండెంట్

విశాలాంధ్ర - మదనపల్లె : విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని విజయభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి మాట్లాడుతూ కరాటే విద్యను అభ్యసించడం వల్ల ఆరోగ్యం,ఆత్మస్థైర్యం,ఆత్మవిశ్వాసం, ముఖ్యం గా క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లి నరసిం హారెడ్డి,యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏ.ఆర్.సురేష్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ఈ కార్యక్రమంలో విజయ భారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూ పంపిణీకి జోరుగా సాగుతున్న అక్రమాలు

పట్టించుకోని జిల్లా అధికారులు

విశాలాంధ్ర- వీరబల్లి : రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు భూ పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టడంతో మండలంలోని పలు గ్రామాలలో భూ పంపిణీకి అధికార యంత్రాంగం సిద్ధం చేస్తోంది. అయితే ఈ భూ పంపిణీకి రైతుల సాగులో అనుభవంలో ఉండి వారికి మాత్రమే భూ పంపిణీ చేయాలన్న నిబంధనలు ఉన్నప్పటికీ రెవెన్యూ యంత్రాంగం చేతివాటం ప్రదర్శిస్తూ గుట్టలు కొల్లగొట్టి వారి పేర్లు జాబితాలో పెడుతున్నట్లు పలు విమర్శలు వస్తున్నాయి. అంతేకాకుండా ఈ గుట్టలు కొల్లగొట్టి సహకరించే వారికి మండలస్థాయి సర్వేయర్ నుంచి సచివాలయ స్థాయి సర్వేయర్ వరకు చేతివాటం లేనిదే సర్వేకు రావడం లేదని పలు గ్రామాల నుంచి విమర్శలు వస్తున్నాయి పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే చాలామంది వద్ద ముడుపులు తీసుకొని ఒక జాబితాన్ని కూడా సిద్ధం చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఎక్కువగా తాటికొండ పల్లె గ్రామం పంచాయతీ పరిధిలోని ఈ తంతు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

అన్నదానం కార్యక్రమం

విశాలాంధ్ర-చిట్వేలి : అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం గట్టుమీద పల్లి నివాసి మన్నూరు పెద్ద చంగయ్య భార్య పవిత్ర కుమార్తె దేవాన్షిక పుట్టినరోజు సందర్భంగా చిట్వేలి మానవతా ఆధ్వర్యంలో యాచకులకు అన్నదాన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్వేలు మానవతా అధ్యక్షులు మునిరావు, టీచర్ అన్నయ్య, సుబ్రహ్మణ్యం రెడ్డి, మన్నూరు సుబ్రహ్మణ్యం (విద్యుత్ డిపార్ట్మెంట్) పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

విశాలాంధ్ర - బి.కొత్తకోట : 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శాఖ గ్రంథాలయం బి.కొత్తకోట నందు మంగళవారం పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు.ఈ ప్రదర్శనను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మైనార్ మధుబాల ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలను అందరికీ అందుబాటులో ఉండేవిధంగా గ్రంథాలయ అభివృద్ధికి అందరూ సహకరించ వలసిందిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ చైర్మన్ కంచి తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశ్వర స్వామి ఆలయంలో హుండీ చోరీ

విశాలాంధ్ర - మదనపల్లె రూరల్ : మదనపల్లి మండలం, వేంపల్లె గ్రామంలో వెలసిన చెన్నకేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడి హుండీ అపహరించుకొని పోయారు.ఈ ఘటన మండలంలో కలకలం రేపింది.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ హుండీని సంవత్సరంలో ఒక్కసారి లెక్కించడం జరుగుతుందన్నారు. ఇంకా ఏడాది పూర్తి కాకపోవడం హుండీ లెక్కింపు జరగలే దన్నారు.ప్రస్తుతం హుండీలో దాదాపు రెండు లక్షల వరకూ డబ్బు ఉండవచ్చని వారు తెలియజేశారు.హుండీ చోరీపై తాలూకా పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయను న్నట్లు గ్రామస్థులు తెలిపారు.అదేవిధంగా పోలీసులు చోరీకి పాల్పడిన వారిని అరెస్టు చేసి ఆలయ నగదును రికవరీ చేయాలన్నారు.

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును విచారించిన డీఎస్పీ

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్ కుమార్ రెడ్డి మరో ఐదు మందిపై శివనారాయణ, నాగరత్నమ్మలు పెట్టిన కేసు పై మంగళవారం అన్నమయ్య జిల్లా డీఎస్పీ శ్రీధర్ విచారిం చారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డికి శివ నారాయణ భూమి వివాదం గురించి బాధితులను డిఎస్పి విచారించారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి తాసిల్దార్ నాగ ప్రసన్న లక్ష్మి, జిల్లా సర్వేయర్ స్థలానికి చేరుకొని భూమిని సర్వే చేయించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సిబ్బంది పాల్గొన్నారు.

పింఛా బస్సును పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం రాయచోటి నుంచి తిమ్మసముద్రం మీదుగా పింఛా బస్సును పునరుద్ధరించాలని తుపాను కారణంగా చిట్టేడు వంకమీద గల బ్రిడ్జి కొట్టకపోవడంతో బస్సును నిలిపి వేయడం జరిగింది బ్రిడ్జి పునరుద్ధరించి తిమ్మ సముద్రం నుంచి బెస్తపల్లి వరకు పదకొండు పల్లెల నివాసులకు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు కాపు సంక్షేమ సేన మండల అధ్యక్షుడు మచ్చా లక్ష్మీనారాయణ, కాపు సంక్షేమ సేన జిల్లా మహిళా అధ్యక్షురాలు రెడ్డిరాణి, కాపు సంక్షేమ సేన జిల్లా ఉపాధ్యక్షులు రామా శ్రీనివాసులు, ఒంటేరు రాజగోపాల్, శ్రీనివాస్ రాజు, మణి రాయల్ తదితరులు పాల్గొన్నారు.

దారి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే నవాజ్

విశాలాంధ్ర-నిమ్మనపల్లి : కొన్నేళ్లుగా నడక దారిని టిడిపి మాజీ సర్పంచ్ భర్త అడ్డగించిన ఘటన మండలంలోని అగ్రహారం పంచాయతీ మంచిగుంటపల్లిలో చోటు చేసుకుంది. మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్‌బాషా, అధికార యంత్రాంగం చొరవతో సమస్య పరిష్కారమైంది. మండలంలోని అగ్రహారం పంచాయతీ మంచిగుంటపల్లె సర్వే నెంబర్లు 32/3, 32/5లో గ్రామానికి చెందిన టిడిపి మాజీ సర్పంచ్ జయరత్నమ్మ భర్త నరేంద్ర పొలంలో నుంచి దాదాపు 70 ఏళులగా ఊరి ప్రజలకు దారి వుంది. సుమారు 250 మీటర్ల పొడవుతో 35 సెంట్ల భూమి దారి వినియోగంలో ఉంది. ప్రభుత్వ నిధులతో పలుమార్లు ఈ రోడ్డును వేశారు. ఈనెల 10వ తేదీన నరేంద్ర, తన పొలంలో నుంచి గ్రామస్తులు ఎవరు వెళ్ళకూడదంటూ, జెసిబితో మట్టిని దారికి అడ్డంగా వేసి మూసేశారు. సోమవారం గ్రామస్తులందరూ కలిసి ఎమ్మెల్యే నవాజ్‌బాషా, ఆర్డీవో ఎంఎస్ మురళిని సంప్రదించి తమ సమస్యపై వినతి పత్రాలు అందజేశారు. స్పందించిన వారు వెంటనే సమస్యను పరిష్కరిం చాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఆ మేరకు ఆర్‌బికె చైర్మన్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, తహశ్శల్దార్ సిఆర్ మంజుల, ఎంపిడిఒ లీలా మాధవి, సర్పంచ్ ఉషారాణి, సర్వేర్ షాన్వాజ్, పోలీసులతో కలిసి మంచుగుంటపల్లెకు వెళ్లారు. దారి సమస్యను పరిశీలించి వెంటనే జెసిబితో దారికి అడ్డుగా ఉన్న మట్టిని తొలగించి, రోడ్డు చదును చేయించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామస్తుల వినతి మేరకు దారికై 35 సెంట్లు స్థలం సబ్ డివిజన్ చేసి పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. స్థానిక గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. మరోసారి సమస్య పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవన్నారు. తమ గ్రామ దారి సమస్యను పరిష్కరించినందుకు స్థానిక ప్రజలు ఎమ్మెల్యే, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. దారి శాశ్వత పరిష్కారం కొరకు సిమెంట్ రోడ్డు మంజూరు చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో సర్వేర్ షాన్వాజ్, సర్పంచ్ ఉషారాణి, ఉప సర్పంచ్ భాస్కర, వైసిపి నాయకులు కైలాసపతి, రామారావు, ఆర్టీసీ శ్రీనివాసులు, వెంకటరమణ పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు:ఎంపిపి

విశాలాంధ్ర - కురబలకోట : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారా లని కురబలకోట ఎంపీపీ దస్తగిరి అభివర్ణించారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని రెండవ రోజైన మంగళవారం కురబలకోట గ్రంథాలయ శాఖలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ దస్తగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఎంతో దోహదపడతాయన్నారు. గ్రంథాలయ అధికారి ఎం.చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ గ్రంథాలయాల్లో ప్రస్తుతం విద్యతో పాటు, సామాజిక,రాజకీయ,ఆర్థిక అంశాలపైన ముద్రించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సతీష్, శ్రీరాములు, కనకరాజు,¬క.పద్మావతమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారులలో చైతన్యం తీసుకొచ్చిన లైబ్రేరియన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : గ్రంథాలయంలో మంచి విలువైన పుస్తకాలను చదివి విజ్ఞానం పెంపొందించుకోవాలని వైకోట లైబ్రేరియన్ మధు విద్యార్థులకు సూచించారు. 55వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం రెండో రోజు పుస్తక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులను గ్రంథాలయానికి తీసుకుని వచ్చి సమావేశ పరిచి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి గ్రంథాలయంలో ఉచితంగా పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. గ్రంథాలయంలో లభించే పుస్తకాలు బయట లభించమన్నారు. వివిధ రకాల పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలు లభిస్తాయన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు స్థానికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఏకగ్రీవంగా మాల మహానాడు కార్యవర్గం

విశాలాంధ్ర - వాల్మీకిపురం : వాల్మీకిపురం మండల ఏపీ మాల మహానాడు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండ్లూరి మహేష్ ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు తెలిపారు. మండల శాఖ అధ్యక్షుడిగా శంకర, గౌరవ అధ్యక్షుడిగా ఔసిలింగయ్య, ఉపాధ్యక్షులుగా రువేంద్ర రమణయ్య ,ప్రధాన కార్య దర్శిగా లోకేష్, కార్యదర్శిగా ఆదినారాయణ, వాల్మీకిపురం పట్టణ కార్యదర్శిగా శ్రీకాంత్, కార్యదర్శులుగా ఎర్రయ్య, మనోజ్ కుమార్ ఎన్నికైనట్లు వివరించారు.

సూపర్ స్టార్ కృష్ణ మరణం బాధాకరం

విశాలాంధ్ర - మదనపల్లె : తెలుగు సినీ సూపర్ స్టార్ కృష్ణ మరణం అత్యంత బాధాకరమని అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన అలిండియా కృష్ణ ఫాన్స్ ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం స్థానిక సిటిఎం రోడ్డు టౌన్ బ్యాంక్ సర్కిల్ నందు సూపర్ స్టార్ కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హీరోగా,సంచలన నటుడిగా, నిర్మాతగా, దర్శకునిగా, స్టూడియో అధినేతగా,ఏలూరు ఎంపీగా, పద్మభూషణ్ అవార్డు గ్రహీతగా సూపర్ స్టార్ నటశేఖర ఘట్టమనేని కృష్ణ మరణం చిత్ర పరిశ్రమకు తీరని లోటని పేర్కొన్నారు.దాదాపు 350 చిత్రాల్లో నటించి,16 చిత్రాలకు దర్శకత్వం వహించి,50 చిత్రాలకు నిర్మాతగా వ్యవహరించిన వ్యక్తి నేడు భౌతికంగా దూరం కావడం బాధాకరమని,ఆయన ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మంజునాథ్, జి.చంద్రమౌళి,సురేంద్ర రెడ్డి,వల్లి,మస్తాన్, నాయక్,బాబు,సిటియం రంగా పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుడు మృతి -మాజీ ఎమ్మెల్యే నివాళులు

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని సుద్ద మాల పంచాయతీ ఓబుల్ రెడ్డి గారి పల్లెలో చెందిన బొమ్మిశెట్టి బుడ్డయ్య (102) మృతి చెందాడు. బుడ్డయ్య కొద్దిరోజులుగా అనారోగ్యం పాలై వయోభారంతో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. బుడ్డయ్య మృతి చెందిన సమాచారం తెలుసుకున్న మాజీ శాసనసభ్యుడు గడికోట మోహన్ రెడ్డి ఓబుల్ రెడ్డి గారి పల్లెకు వెళ్లి బుడ్డయ్య భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బుడ్డయ్య కు తనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. మండలంలో వంద సంవత్సరాల పైబడి జీవితాన్ని అనుభవించిన బుడ్డయ్య గురించి చర్చించుకుంటున్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: గ్రంథా లయాలు విజ్ఞాన భాండాగారాలని సంబే పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసిం హారెడ్డి లైబ్రేరియన్ రెడ్డి శేఖర్ అన్నారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలతోనే జ్ఞానం పెరుగుతుందని, విద్యార్థులు గ్రంథాలయాలను విరివిగా వినియో గించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మార్ల ఓబుల్ రెడ్డి, వెంకట్రామరాజు, నబి రసూల్, సురేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ బాలికా రాష్ట్ర కో కన్వీనర్ గా మద్దెల సౌందర్య ఎన్నిక

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య బాలికల రాష్ట్ర సమ్మేళనం విజయవాడలోనిదాసరి భవనంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో అన్నమ య్య జిల్లా బాలికల కన్వీనర్ గా పనిచేస్తున్న మద్దెల సౌందర్యని బాలికల రాష్ట కో కన్వీనర్ గా రాష్ట్ర కమిటీ ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థిని లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై తనవంతు పోరాటా లు నిర్వహిస్తానని తెలిపారు. తన మీద నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు గుజ్జుల ఈశ్వరయ్యకి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

దీప బ్లడ్ బ్యాంక్ కరపత్రాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంలో వున్న ఏపీ మోడల్ కళాశాల, ఏపీ మోడల్ స్కూల్, చెన్నముక్క పల్లె ప్రభుత్వ పాఠశాల, రాజుల కాలనీ లోని చైతన్య స్కూల్ లలో దీప బ్లడ్ బ్యాంక్ ప్రచురించిన కరపత్రా లను ఆవిష్కరించడం జరిగిందని నేషనల్ బ్లడ్ ప్రమోటర్ బ్లడ్ మోటివేటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయా పాఠ శాలలలో రక్తదానం చెయ్యడం వలన ఉపయోగాలు, రక్తదానము ఆవశ్యకత కలిగిన పోస్టర్లను విడుదల చేసినట్లు తెలిపారు. అనంతరం మైనుద్దీన్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని, విద్యార్థి దశ నుంచే సమాజ సేవ లక్ష్యంగా రక్తదానం పట్ల అవగాహన పెంపొందించు కోవాలన్నారు. రక్త దానం చేయడం వలన కలిగే ప్రయోజనాలు లాంటి అంశాల పట్ల అవగాహనా కార్యక్రమాలు నిర్వహించల్సిన అవశ్యకత వుందన్నారు. ఆదిశగా విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని ఉపాధ్యాయ సిబ్బందికి కూడా తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రవీంద్ర నాయక్, కమిటీ సభ్యులు తన్వీర్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ దూదేకుల సంఘం రాష్ట్ర స్థాయి సభ్యుల ఎన్నిక

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: బీసీ దూదేకుల ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా వేంపల్లి అమీర్ భాష, యూత్ విభాగం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా సుంకేసుల జావీద్ హుస్సేన్ లను రాష్ట్ర కార్యవర్గం నియమించినట్లు వారు తెలియజేశారు. ఈ మేరకు మంగళ వారం వైఎస్సార్ కడప జిల్లా కేంద్రంలోని ఎంబిసి కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు రసూల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లా, రాష్ట్ర ఉపాధ్యక్షులు పగిడాల పెద్దన్న ల ఆధ్వర్యంలో నియామక పత్రాలను అందుకున్నట్లు ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అనంతరం అమీర్ భాష, జవిద్ హుస్సేన్ లు మాట్లాడుతూ తమ మీద నమ్మకంతో తమకు ఈ పదవి ఇచ్చినందుకు బాధ్యతగా వ్యవహరించి సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఏవైనా సమస్యలు తమ దృష్టికి వస్తే రాష్ట్ర స్థాయి కమిటీ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తోడ్పడతామని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. తమతో పాటు కార్యదర్శి రెడ్డయ్య, జిల్లా నాయకులు బారా హుస్సేన్, రసూల్ సాయి హుస్సేన్ లు పాల్గొన్నారని అన్నారు.

సీపీఐ నూతన మండల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఓబులవారిపల్లి సీపీఐ నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా సి.నాగమ్మ, సహాయ కార్యదర్శులు కె.నరసింహులు, వి.నరసమ్మ, కార్యవర్గ సభ్యులుగా జాహిద్, సిద్ధమ్మ, ఎం.శివయ్య, ఎస్.నరసింహులు, డి.నాగేశ్వరరావు, ఆర్.వెంకటేష్, ఎం.వెంకటరమణ, వెంకటరెడ్డి, ఆహ్వానితులుగా రోశమ్మ, తిరుపాలయ్య, పెంచలయ్య, సి.రాజ తదితరులను ఎన్నుకున్నారు. సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, సీనియర్ నాయకులు ఎస్.శంకరయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా నిర్మిస్తున్న గెస్ట్ హౌస్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి, భవనాన్ని ఈ నెల చివరిలోగా అప్పగించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు.మంగళవారం మధ్యాహ్నం గెస్ట్ హౌస్ భవన నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. టైల్స్ పనులు పూర్తి చేశామని, ఈ నెల చివరిలోగా అన్ని పనులు పూర్తి చేసి అప్పగిస్తామని అధికారులు కలెక్టర్ కు వివరించారు. గెస్ట్ హౌస్ ముందు భాగంలో మట్టి చదును పనులను వేగవంతం చేయాలన్నారు. గెస్ట్ హౌస్ వచ్చేందుకు రోడ్డు పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్ అండ్ బి డిఈ సురేష్ నాయక్, రాయచోటి తహసీల్దార్ రవిశంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మచ్చుకైనా కానరాని మానవత్వం !

- అయినవాళ్లు ఉన్నా బంకులో జీవచ్ఛవంలా వికలాంగుడి జీవనం

విశాలాంధ్ర - వాల్మీకిపురం : అయినవాళ్లు ఉన్నా ఒక వికలాంగ వృద్ధుడు దిక్కులేని అనాథగా, జీవచ్ఛవంలా బంకులో పడి ఉండడం పలువురిని కలచివేస్తోంది. వికలాం గ వృద్ధుడు ఇబ్రహీం కొన ఊపిరితో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న దుస్థితి ..మచ్చుకైనా కానరాని మానవత్వం గురించి హృదయాలను కుదిపేస్తుంది. ఎదు గు తున్న కాలాన్ని అనుసరిస్తూ, డబ్బు, పలుకుబడి కోసం సొంత తల్లితండ్రులను దూరం చేసుకుంటున్న సమాజం ఇది. వాల్మీకిపురం పట్టణం పివిసి హైస్కూల్ దగ్గర గల ఒక చిన్న బంకులో కాపురం ఉండే వికలాంగ వృద్ధుడు ఇబ్రహీం వాల్మీకిపురం ప్రజలందరికీ సుపరిచితుడే. గత రెండు దశాబ్దాలుగా పక్షవాతంతో బాధపడుతూ ఎవరిపైన ఆధారపడకుండా చిన్న బంకులో కాపురం ఉండేవాడు. కొన్ని రోజుల క్రితం అతని ఆరోగ్యం క్షీణించి గాంధీ బొమ్మ దగ్గర పడి ఉండటం చూసి కొంతమంది స్థానిక యువత అతనిని ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స చేయించారు. ఇతనికి నెల నెల పెన్షన్ వచ్చేది, అలాగే ఇతని దగ్గర బ్యాంకు ఖాతాలో, మరియు బాండ్ రూపంలో దాదాపుగా 2 లక్షల రూపాయల వరకు ఉండేవని స్థానికులు తెలిపారు. అతని కుటుంబ సభ్యులు డబ్బులు అన్ని తీసుకొని పీలేరు అనాథాశ్రమంలో వదిలివేసి వెళ్లడం జరిగిందని, ఇంతలో ఏమైందో ఏమో గాని గత శు క్రవారం అర్ధరాత్రి ఇబ్రహీం ను గుర్తు తెలియని వ్యక్తులు పివిసి స్కూల్ దగ్గర గల అతని బంకులు వద్ద వదిలి వెళ్ళిపోయారు. దీంతో అతను ఆరు రోజులుగా అన్నం, నీళ్ల లేక కొనఊపిరితో చావు బతుకుల మధ్య జీవచ్ఛవంలా కొట్టుమిట్టాడుతున్నాడు. అయినవాళ్లు అందరూ ఉన్నా దిక్కులేని అనాథగా పడి ఉన్న ఇబ్రహీం దుస్థితి స్థానికులను కలవరపాటుకు గురిచేస్తోంది . పోలీసులు, సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని ఇబ్రహీం కుటుంబ సభ్యులను సంప్రదించి అతనిని అప్పగించాలని స్థానికులు కోరుతున్నారు.

సచివాలయం ఉద్యోగులు సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర-నందలూరు : సచివా లయం ఉద్యోగులు సమయపాలన పాటించాలని నాగిరెడ్డిపల్లిమేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ అన్నారు. మంగళ వారం నాగిరెడ్డిపల్లి పంచా యతీ పరిధిలోని రెండు, మూడు సచి వాలయాలను ఈఓఆర్డి డి.వి. ప్రసాద్‌తో కలిసి సచివాలయాలను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా హాజరు పట్టిక, ఇతర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జంబు సూర్య నారాయణ, ఈఓఆర్డి ప్రసాద్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్క సచివాలయ ఉద్యోగి సమయపాలన విధిగా పాటించాలన్నారు. ఎక్కడికైనా పని నిమిత్తం వెళితే రిజిస్టర్‌లో తెలపాలని పేర్కొన్నారు. అలా కాకుండా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. నారా యణరాజుపేట జగనన్న కాలనీలో విద్యుత్ సౌకర్యం, నీటి సౌకర్యం ఏర్పాటుకు సంబంధించిన అధికారులతో మాట్లాడి త్వరగా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం జగనన్న కాలనీలో కొంతమంది బేస్ మట్టాలు మిగిలిన వారు కూడా ఇళ్ళ నిర్మాణం చేపట్టేలా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అనర్హులకు వెళ్లకుండా అర్హులకు అందేలా చూడాలన్నారు. తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని సర్పంచ్ సూర్యనారాయణ పేర్కొన్నారు. సచివాలయం ద్వారా అందించే సర్టిఫికెట్ల విషయంలో కాస్త దృష్టి సారించి తప్పులు లేకుండా చూడాలన్నారు. డిజిటల్ వెల్ఫేర్ అసిస్టెంట్లు బాగా పనిచేసినప్పుడే మనకు మంచి పేరు వస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పాలకపక్షం, ప్రతిపక్షం పరస్పర విమర్శలతో సమస్యలు గాలికొదిలేశారు

సీపీఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు ఆగ్రహం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పాలకపక్షం ప్రతిపక్షం ఒకరి పైన ఒకరు విమర్శలు చేసుకుంటూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేదల సమస్యలను గాలికి వదిలేసి విలువైన కాలాన్ని వృథా చేస్తున్నారని సీపీఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఓబులవారిపల్లి మండలంలో చెన్నకేశవ దేవాలయం పక్కన సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబులవారిపల్లి మండలంలో ఉన్న 22 గ్రామ పంచాయతీలలో పేదలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారన్నారు. అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు బంజరు భూములు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. వేలాది ఎకరాలు భూము లు అన్యాక్రాంతమవుతున్న రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వం బంజర భూములను గుర్తించి పేదలకు పంచక పోతే ఎర్రజెండాలు నాటి అర్హులైన పేదలకు భూములు పంచుతామని హెచ్చరించారు. ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల్లో పక్క ఇండ్లను ప్రభుత్వమే ఉచితంగా నిర్మించి ఇవ్వాలన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా విశాఖపట్నం రైల్వే జోన్ వెనుకబడ్డ

రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ నూతన పరిశ్రమల ఏర్పాటు కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం రామాయపట్నం వాడరేవు లాంటి అనేక శ్రీకృష్ణ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం విభజన హామీలు నెర వేర్చాలన్నారు కేంద్ర ప్రభుత్వం నుండి ఏ ఒక్కటి కూడా అమలు చేయించుకోలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు సొడవరం శంకరయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, డిహెచ్పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు మోడీ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరంతరంగా పంట బంగారు రుణాలు

విశాలాంధ్ర - వాల్మీకిపురం : వాల్మీకిపురం సింగిల్ విండోలో నిరంతరంగా పంట బంగారు రుణాలు ఇస్తున్నట్లు అధ్యక్షుడు రామ కృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక సింగిల్ విండో కార్యా లయంలో జరిగిన సహకార వారోత్సవాల్లో ఆయన మాట్లాడుతూ లిపారు. స్థానిక సింగిల్ విండో ద్వారా ఇప్పటివరకు రూ. 8 కోట్లపంట రుణాలు, రూ. 2.5 0 కోట్ల బంగారు రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. రైతులు సింగిల్ విండో రుణాలను సద్వినియోగం చేసుకొని సంఘ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె డివిజనల్ సహకార శాఖ అధికారి శ్యాం ప్రసాద్ రెడ్డి, వాల్మీకిపురం అధికారులు నారాయణమూర్తి, మైనుద్దీన్ , సింగిల్ విండో డైరెక్టర్లు చంద్రశేఖర్, నరసింహారెడ్డి , సీఈఓ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

మహిళలు వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర-పీలేరు: అనేక ఆటు పోట్లను ఎదుర్కొని ప్రస్తు తం విజయ వంతంగా నడుస్తున్న మహిళా సంఘా లు భవిష్యత్తులో వ్యాపార సంఘాలుగా అభివృద్ధి చెందాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బోధిషా వలి అన్నారు. పీలేరు స్త్రీ శక్తి భవన్ లో పీలేరు మండల సమాఖ్య సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆహార ఉత్పత్తుల విభాగంలో వ్యక్తిగత, సంఘాల అభివృద్ధి, సంస్థలుగా ఏర్పడేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి బోధిషా వలి మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ స్కీం (పీఎంఎఫ్ఎంఈ), ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం(పిఎంజిఈపి) పథకాల గురించి వివరించారు. ఈ పథకాల ద్వారా మహిళా సంఘాలు తమ ఉత్పత్తులకు విలువ ఆధారిత పరిశ్రమలుగా మలుచుకోవచ్చునన్నారు. వ్యక్తిగతంగా అయినా సంఘాన్ని అయినా పరిశ్రమ స్థాపనకు ముందుకు వస్తే ప్రభుత్వాలు 10 లక్షల దాకా రుణం అందిస్తాయని దానిలో 35 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్లు విలువ ఆధారిత యూనిట్ల ఏర్పాటులో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఉద్యాన శాఖ అధికారి సుకుమార్ మాట్లాడుతూ మహిళా సంఘాల ఎఫ్ పి ఓ లకు కలెక్షన్ సెంటర్లు ,రైపనింగ్ చాంబర్లు మంజూరు చేస్తామని, ఆసక్తి గల మహిళలు తమ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పురుషోత్తం రెడ్డి, ఎఫ్పిఓ సిసి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న అధికారంలో ఉన్నా తీరని కష్టాలు

- మండల కేంద్రానికి ఆమడ దూరంలో జగనన్న కాలనీ
- వైసీపీ నేత యర్రపురెడ్డి అజయ్ రెడ్డి

విశాలాంధ్ర - సుండు పల్లె : మండలంలో ప్రజలు సమస్యలతో సతమతం అవుతున్నారని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన పేదవారి కష్టాలు తీర లేదని వైసీపీ నేత యర్రపురెడ్డి అజయ్ రెడ్డికి సుండుపల్లి పంచాయతీలోని ప్రజలు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలతో పాటు చిన్న చిన్న సమస్యలు సుండుపల్లి గ్రామ పంచాయతీలో మరింతగా పెరిగిపోయాయని ఆయన దృష్టికి ప్రజలు తీసుకెళ్లారు. జగనన్న కాలనీలోనీ సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని అజయ్‌రెడ్డి మంగళవారం తెలిపారు. మండల కేంద్రంలోని నిరుపేద ముస్లిం మైనార్టీలతోపాటు పలువురిని మండల కేంద్రానికి దూరంగా కంచి పార్టీ వాళ్ల పల్లె సమీపంలోని గుట్టల మధ్యలో జగనన్న కాలనీ ఏర్పాటు చేసి స్థలాలు కేటాయిస్తే వారి పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ స్థలాలు దుర్వినియోగం అయ్యాయని ఆయన మండిపడ్డారు. ప్రజలకు అనువైన చోట ఇంటి పట్టాలు కేటాయించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశిస్తే పట్టా భూములు కొని పేదలకు ఇవ్వాల్సిన ప్రజాప్రతినిధులు అధికారులు గుట్టల్లో మండల కేంద్రానికి దూరంగా అటవీ ప్రాంతంలో ఇంటి స్థలాలు కేటాయించి చేతుకు దులుపుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని స్థానికులు తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. మూడు సంవత్సరాల కాల వ్యవధిలో లక్షలాది రూపాయలు ప్రభుత్వ నిధులు వచ్చిన సుండుపల్లి మండలానికి చేసిందేమీ లేదని ఆయన అన్నారు.

మైనింగ్ పేరుతో రైతుల కడుపు కొట్టకండి

వైసీపీ నేత యర్రపురెడ్డి అజయ్ రెడ్డి

విశాలాంధ్ర - సుండుపల్లె : మైనింగ్ లీజు పేరుతో రైతన్నల కడుపు కొట్టకండి అని వైసీపీ సీనియర్ నాయకుడు యర్రపు రెడ్డి అజయ్ రెడ్డి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని మడితాడు గ్రామపంచాయతీ వానరాచపల్లి బిడికి సమీపంలో ఎనము బండ వద్ద ప్రభుత్వం ఇచ్చిన మైనింగ్ లీజును వెంటనే రద్దు చేయాలని ఆయన కోరారు. గిరిజనులు, వడ్డెరలు భూములు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్న ప్రదేశానికి సమీపంలో మైనింగ్ కోసం ఎటువంటి అనుమతులు లేకుండా గత ప్రభుత్వం లీజును అనుమతి చేయడం రైతులకు తీరని నష్టాన్ని కలుగజేస్తుందని అన్నారు. రైతులు గ్రామస్తులు వ్యతిరేకిస్తున్న మైనింగ్ లిస్టును రద్దు చేయకపోవడం హాస్యస్పదం అన్నారు. మైనింగ్ ల్పీజ్ పేరు స్థానిక రైతులకు ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరించారు.

కృష్ణకు అభిమానుల అశ్రునివాళి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు క్రాస్ రోడ్డులో కృష్ణ అభిమానులు మంగళవారం ఉదయం అశ్రు నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా పీలేరు పట్టణ కృష్ణ అభిమానుల అధ్యక్ష, కార్యదర్శులువి.ఎస్ శాస్త్రి, పేపర్ రమణ, రాము ఆర్ట్స్ రామ్మూర్తి మాట్లా డుతూ కృష్ణ మరణం సినీ ప్రపంచానికి తీరనిలోటని, ఆయన నిజజీవితంలోనూ డేరింగ్ అండ్ డాషింగ్ సూపర్ స్టార్ అని తెలిపారు. ఆయన మంచి మనసున్న వ్యక్తి అని అన్నారు. అంతే కాకుండా అందరికీ అజాతశత్రువు అని కొనియాడారు. కృష్ణ 350 చిత్రాలకు పైగా నటించడం కాకుండా పలు రికార్డులు క్రియేట్ చేశాడని, తెలుగులో తొలి సినిమాస్కోపు, కౌబాయ్, జేమ్స్ బాండ్, 70 ఎం.ఎం, ఈస్ట్ మాన్ కలర్ చిత్రాలను తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేసిన ఘనత ఆయనకు ఉందని అన్నారు. కృష్ణ మరణంతో తెలుగు చలనచిత్ర పరిశ్రమ శోకసముద్రంలో మునిగిపోయింది అన్నారు. కృష్ణకు అప్పట్లోనే ఏ హీరోకు లేనివిధంగా 2500 అభిమాన సంఘాలు ఉండేవని అంతేగాక ఉత్తమ నటుడిగా ఎన్నో అవార్డులు పురస్కారాలు అందుకున్నారని అన్నారు. ఎన్టీఆర్ జాతీయ అవార్డు, ఫిలింఫేర్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు, గౌరవ డాక్టరేట్, పద్మభూషణ్ లాంటి అవార్డులను సొంతం చేసుకున్నారన్నారని అన్నారు.ఘట్టమనేని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

స్పర్శ లేని మచ్చలు కుష్టు వ్యాధికి సంకేతం

విశాలాంధ్ర-పీలేరు: కుష్టు వ్యాధి చర్మా నికి, నరాలకు సోకే దీర్ఘకాలిక ఒక అం టు వ్యాధి అని డాక్టర్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం డాక్టర్ రెడ్డి 21 రోజులు పాటు జరగబోయే. (యల్.సి.డి.సి.) దాగి ఉన్న అనుమనిత కుష్టు వ్యాధి గ్రస్తులనూ కనుగొనే కార్యక్రమానికి తలపుల గ్రామంలో తమ సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ప్రారంభ దశలో గుర్తించి బహుళ ఔషధ చికిత్స విధానంలో ఆరు, 12 నెలల్లో అంగవైకల్యానికి దారి తీయకుండా పూర్తిగా నయమవుతుందని, సర్వే నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలకు సహకరించి, కుష్టు వ్యాధి రహిత పీలేరుగా తీర్చిదిద్దుడంలో అందరు సహకరించాలని డాక్టర్ రమేష్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ నాయక్,హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పి.హెచ్.యన్.వెంకటసుబ్బమ్మ,పర్యవేక్షకులు కుసుమ, కృష్ణయ్య, ఏ.యన్.ఎం నాగవేణి, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

షెఫర్డ్స్ ఇండియా ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో భక్తకనకదాస జయంతి వేడుకలు

విశాలాంధ్ర - మదనపల్లె : షెఫర్డ్స్ ఇండియా ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గోవా నందు వాస్కోలోని రవీంద్ర భవన్‌లో శ్రీభక్త కనకదాసు జయం తి వేడు కలు ఘనంగా జరిగాయి. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి షెఫర్డ్స్ ఇండియా ఇంటర్నేషనల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు,జాతీయ బి.సి సంక్షేమ సంఘం దక్షణ భారత దేశ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ, కురుమ, కురువ సంఘం అధ్యక్షులు మరియు జబ్బల శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది.షెఫర్డ్స్ ఇండియా ఇంటర్నేషనల్ వారిచే నిర్వహించిన శ్రీభక్త కనకదాసు జయంతి వేడుకలను మరియు నేషనల్ కన్వెన్షన్ ఆఫ్ షెఫర్డ్స్ కమ్యూనిటీ కార్యక్రమంలో జబ్బల శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ఏడాది ప్రతిష్ఠాత్మకంగా భక్తకనక దాసు జయంతి వేడుకలను గ్రామాల నుంచి పట్టణాల వరకు నిర్వహిస్తున్నామని ప్రకటించారు.ఈ కార్యక్రమం ద్వారా జాతి ఐక్యతను చాటి చెప్పడంతో పాటు,అన్ని రంగాల్లో రాణించే విధంగా చైతన్యపర్చడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి మంజునాథ్,మొక్షిత్ తోపాటు పలువురు హాజరయ్యారు.

జీపు డ్రైవర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-చిట్వేలి : అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలంలో మంగళవారం, ఉదయం సిఐటీయు మండల నాయకులు నానీ అధ్యక్షతన స్థానిక శివాలయంలో ఏపీ ప్రైవేటు ట్రాన్స్‌పోర్ట్, జీపు డ్రైవర్స్ యూనియన్ సిఐటీయు అనుబంధం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిఐటీయు జిల్లా కార్యదర్శి సిహెచ్ చంద్రశేఖర్ ప్రకటించారు. యూనియన్, గౌరవ అధ్యక్షురాలుగా, యాదూరి సుజాతమ్మ, అధ్యక్షులుగా ఆకేపాటి.శంకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా కాటం శెట్టిసుబ్రహ్మణ్యం, కోశాధికారిగా, కస్తూరి గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎస్ అక్బర్ బాషా, వర్కింగ్ సెక్రటరీగా,షేక్ గౌస్ బాషా, ఉపాధ్యక్షులుగా, కందుల సుబ్బయ్య, కోలే సుధాకర్, ముండ్లపల్లి ఈశ్వరయ్య, గౌస్ లడ్డు సహాయ కార్యదర్శులుగా, కొక్కింటి సుబ్రహ్మణ్యం, తుమ్మల శివప్రసాద్, ఎద్దుల శరత్ కుమార్, తిక్కారపు శివ, మరో 11 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పందికాళ్ళ మణి, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ ఓబిలి పెంచలయ్య, సిఐటీయు మండల నాయకులు, పగడాల భరత కుమార్ తదితరులు పాల్గొన్నారు. తక్షణం ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలని, అందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని, పెట్రోల్ డీజిల్, గ్యాస్, ధరలు తగ్గించాలని, విపరీతంగా వేస్తున్న పెనాల్టీలు రద్దు చేయాలని, అన్ని రకాల టాక్సులు విపరీతంగా పెంచారని, వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

27న హార్సిలీహిల్స్‌లో వాల్మీకుల ఆత్మీయ కలయిక

- కరపత్రాలు విడుదల చేసిన వీఆర్ఎస్ఎస్ నాయకులు

విశాలాంధ్ర - మదనపల్లె : జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ నందు ఈ నెల 27వ తేదీన జరిగే వాల్మీకుల ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు పొదల నరసింహులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక చిత్తూరు బస్టాండ్ వాల్మీకి సర్కిల్ నందు వాల్మీకి విగ్రహం ఎదుట వాల్మీకుల ఆత్మీయ కలయిక కార్యక్రమ కరపత్రాలను విడుదల చేశారు.మదనపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు పులి శ్రీనివాసులు,మండల అధ్యక్షులు సద్దల జయసింహల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు పొదల నరసింహులు, విఆర్ఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొగ్గిటి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి గంపల గంగరాజు,రాష్ట్ర అధికార ప్రతినిధి నాగినేని గోవిందు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మక్కినేని వేణు గోపాల్,అన్నమయ్య జిల్లా కార్యదర్శి బొమ్మనపల్లి లక్ష్మన్న,మండల ఉపాధ్యక్షులు మునగమాను రెడ్డి శేఖర్,మదనపల్లి పట్టణ అధ్యక్షులు కొత్త ఉడుము శంకర్,ఉపాధ్యక్షులు పిల్లిచంద్ర,వైయస్సార్ గ్రామ అధ్యక్షులు మంజునాథ,నిమ్మనపల్లి మండల అధ్యక్షుడు గాది బాస్కర్,ఉపాధ్యక్షుడు - చెన్నం వెంకట్రమణ,పిల్లి రవి,పరపట్ల నరసింహులు, యద్దల శ్రీనాథ్,కమలమ్మ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా పొదల నరసింహులు మాట్లాడుతూ వాల్మీకుల ఎస్టీ పునరు ద్ధరణ కోసం,65 సంవత్స రాల సుదీర్ఘకాలంగా ఉద్యమాలు ప్రభుత్వాలపై చేస్తూ,పోరాడుతున్న వా ల్మీ కు లందరిని ఒక చోటి కి చేర్చి, సంఘాలు, పార్టీలకు అతీతంగా ఎస్టీ రిజర్వేషన్ సాధన ఏకైక లక్ష్యంగా వాల్మీకుల ఆత్మీయ కలయిక కార్యక్రమా న్ని ఏర్పాటు చేశామని ప్రకటించారు. ఈనెల 27న హార్సిలీహిల్స్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వాల్మీకులు ఆత్మీయ కలయిక కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయా లన్నారు. అనంతరం మదనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు పులి శ్రీనివాసులు,మండల అధ్యక్షులు సద్దల జయసింహలు మాట్లాడుతూ వాల్మీకి బిడ్డల భావితరాల భవిష్యత్తు కోసం మరియు వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ సాధించే లక్ష్యంతో దశ దిశను నిర్దేశించడానికి హార్సిలీహిల్స్ లో జరుగనున్న వాల్మీకుల ఆత్మీయ కలయిక కార్యక్రమానికి ప్రతి ఒక్క వాల్మీకి తరలివచ్చి తమ అమూల్యమైన సలహాలు,సూచనలు అందించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విఆర్ఎస్ఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.